

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 251 | శుక్రవారం 18 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## అభిషేక్ శర్మ రికార్డు విధ్వంసం.. ఆస్ట్రేలియన్ ముందు కొండంత లక్ష్యం



# మోదీ నిర్ణయాలు ప్రగతికి దిక్సూచి

వారణాసిలో కాశీ విశ్వనాథుని దర్శించుకున్న సీఎం చంద్రబాబు

ప్రధాని మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానంపై జరిగిన సేవాయాత్రలో పాల్గొన్న చంద్రబాబు

కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగితో కలిసి పూజలు

2లో

స్వామివారికి పవిత్ర జలాలతో అభిషేకం చేసి, భక్తులకు ప్రసాదం పంపిణీ

చంద్రబాబు వెంట టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ కాశీ విశ్వనాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న

## డీజే వాహనాలను అడ్డుకోవద్దన్న మంత్రి నారా లోకేశ్

వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్

ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి

2లో

నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



## వైసీపీ మాజీ ఎమ్మెల్యే గనులపై మైనింగ్ శాఖ దాడి..



అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలంలో కాపు రామచంద్రారెడ్డి మైనింగ్

నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేస్తున్నారని ఫిర్యాదులు

పొక్లెయిన్లు, రవాణా వాహనాలను స్వాధీనం చేసుకున్న అధికారులు

2లో

అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం నేమకల్లు పరిధిలో అక్రమ మైనింగ్ వ్యవహారం కలకలం రేపుతోంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి చెందిన గనుల్లో లీజు నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తున్నారన్న ఫిర్యాదులపై మైనింగ్ శాఖ అధికారులు ఈరోజు మెరుపు దాడులు నిర్వహించారు. సాంకేతిక బృందాలతో కలిసి రంగంలోకి దిగిన అధికారులు మైనింగ్ సరిహద్దులు, పరిమితికి మించిన క్వారీయింగ్ ఆరోపణలపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అధునాతన మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా నిబంధనలను ఉల్లంఘించి ఎంత మొత్తం ఖనిజాన్ని అక్రమంగా తరలించారో తేల్చేందుకు

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు: జగన్ పై అనిత ఫైర్



డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు

డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం

2లో

వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య

ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు.

# 4815.53 ఎకరాలకు మోక్షం



ఫ్రీహోల్డ్ భూములకు విముక్తి

రైతుల పేరుతో రిజిస్ట్రేషన్‌కు అవకాశం

జేసీ స్థాయిలో నిర్ణయాధికారం

కొన్ని ప్రాంతాల్లో అన్యాక్రాంతం

2లో

నిషేధిత జాబితాలో ఉన్న భూములకు ప్రభుత్వం విముక్తినిచ్చింది. రెవెన్యూ డివిజన్‌ల వారీగా 22ఎ నుంచి మినహాయించిన భూములు, షరతులతో కూడిన పట్టాలున్న భూములు, అసైన్డ్, ఎస్సీ కార్పొరేషన్, ఈనామ్ భూములను గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా 4815.53 ఎకరాలను ఫ్రీహోల్డ్ నుంచి విముక్తి చేసేందుకు అవకాశం ఉంది.

అర్హతను బట్టి వాటికి రెవెన్యూ అధికారులు మినహాయింపు ఇస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌లో ఉన్న భూములపై రైతులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంది. అసైన్డ్‌భూములు, ఈనామ్ భూములు, డిపట్టా భూములు తదితర కేటగిరీల్లో వెసులుబాటు కల్పించింది. గతంలో 2002కు ముందు ఉన్న భూములకు సంబంధించి ఫ్రీహోల్డ్ నుంచి ఉపశమనం కల్పించాలని నిర్ణయించారు. తాజాగా 2006 వరకు దానిని పొడిగించారు. అసైన్డ్‌భూములు పొందిన రైతులు ఇతరులకు విక్రయించుకోవాలంటే 20 ఏళ్లు వ్యవధి దాటాలి. డిపట్టా భూములైనా సరే అదే వర్తిస్తుంది. దాంతో ప్రభుత్వం 2006 వరకు మినహాయింపును పొడిగించింది. ఫలితంగా జిల్లాలో మరింత మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. వాస్తవానికి జిల్లాలో అత్యధికంగా కాళ్ల మండలంలోనే అసైన్డ్ భూములున్నాయి.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

### రంగంలోకి రెవెన్యూ అధికారులు



కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు

సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ

2లో

అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక

## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం

## కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం

రాష్ట్రంలో కరవు పరిస్థితులపై జగన్ ఆందోళన

2లో

ఈ ఖరీఫ్‌లో సాగు 56.4 లక్షల ఎకరాలకే పరిమితమయిందన్న జగన్

రైతులను నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న కరవు, వర్షాభావ పరిస్థితులపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర

## వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి..

## 'వీకేఎస్' మంత్రంతో సభికులను అలరించిన సీఎం

2లో


వారణాసిలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో చంద్రబాబు

మోదీ పాలనను వివరిస్తూ 'వీకేఎస్' మంత్రాన్ని ఆవిష్కరించిన సీఎం

కాశీలో బాలాజీ ఆలయానికి 10 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి

చంద్రబాబు ప్రసంగానికి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక అభినందనలు

ఎన్డీఏ బంధం చెక్కుచెదరదని, ఏపీకి అండగా నిలిచారని స్పష్టీకరణ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వారణాసిలో నిర్వహించిన 'కాశీ–వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో ఆయన తన వాగ్ధాటితో సభికులను ఉత్తేజపరిచారు. ప్రధాని మోదీ పాలన, దార్శనికత, దేశానికి అందిస్తున్న సేవలను వివరిస్తూనే,

## జీవీఎంసీ ఎన్నికలకు సిద్ధం కావాలి

'నార్త్' నేతలు, కార్యకర్తలకు ఎంపీ ఎం.శ్రీభరత్ పిలుపు

ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

2లో



త్వరలో జరగనున్న జీవీఎంసీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఎంపీ ఎం.శ్రీభరత్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి ప్రజలకు వివరించాలన్నారు.

# రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం:

కార్యాలయం నుంచి రీజనల్ కో–ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లాల వారీగా పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ క్షేత్రస్థాయి కార్యాచరణ చేపడుతుందని, త్వరలోనే తాను స్వయంగా కరవు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

# అభిషేక్ శర్మ రికార్డు విధ్వంసం.. ఆఫ్ఘన్ ముందు కొండంత లక్ష్యం

**మూడో టీ20లో రికార్డు సెంచరీతో కదం తొక్కిన అభిషేక్ శర్మ**

**కేవలం 34 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 108 పరుగులు**

**అర్ధశతకంతో రాణించిన వికెట్ కీపర్ సంజూ శాంసన్**

**నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 221 పరుగులు చేసిన భారత్**

**ఆఫ్ఘనిస్థాన్ ముందు 222 పరుగుల భారీ లక్ష్యం**

ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న మూడో టీ20 మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర సెంచరీతో కదం తొక్కాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఆకాశమే హద్దుగా చెలరేగిన అభిషేక్.. సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. అతనికి వికెట్ కీపర్ సంజూ శాంసన్ అర్ధశతకంతో చక్కటి సహకారం అందించడంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో 30 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేసుకున్న అభిషేక్.. భారత్ తరఫున అత్యంత వేగంగా టీ20ల్లో సెంచరీ సాధించిన బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. అంతేకాదు, టెస్టు హోదా కలిగిన దేశాల్లో ఇదే వేగవంతమైన టీ20 సెంచరీ. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అభిషేక్ ఆరంభం నుంచే ఆఫ్ఘాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 34 బంతుల్లోనే 9 ఫోర్లు, 11 భారీ సిక్సర్ల సాయంతో 108 పరుగులు చేశాడు. మరోవైపు సంజూ శాంసన్ కూడా 35 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 50 పరుగులు చేసి రాణించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 9.5 ఓవర్లలోనే 142 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు.

# వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి.. 'వీకేఎస్' మంత్రంతో సభికులను అలరించిన సీఎం

ఆంధ్రప్రదేశ్‌తో కేంద్ర ప్రభుత్వ బంధాన్ని బలంగా చాటిచెప్పారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించకముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనను ప్రత్యేకంగా అభినందించడం, ప్రసంగం ముగిశాక "వెరీ వెల్... వెరీ వెల్" అంటూ ప్రశంసించడం సభలో అందరి దృష్టినీ ఆకర్షించింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని హర హర మహాదేవ్ అంటూ ఆధ్యాత్మిక కోణంలో ఆరంభించడం విశేషం.

**మంత్రం.. సరికొత్త నినాదం** ప్రధాని మోదీ ప్రస్థానాన్ని వివరిస్తూ చంద్రబాబు 'ఎఖా' అనే సరికొత్త మంత్రాన్ని ఆవిష్కరించారు. "ఎ అంటే మోదీ జన్మస్థలమైన వాద్‌నగర్, ఖ అంటే ఆయన కర్మభూమి అయిన కాశీ, ా అంటే ఆయన జన్మించిన సెప్టెంబర్ 17. ఈ 'ఎఖా' మంత్రం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది. సానుకూల దృక్పథంతో కృషి చేస్తే ఎవరైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మోదీ నిరూపించారు" అని చంద్రబాబు అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి, రైల్వే స్టేషన్‌లో టీ అమ్ముతూ, కష్టపడి చదువుకుని దేశ ప్రధాని స్థాయికి ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**అభివృద్ధి, సంక్షేమంలో మోదీ మార్క్** మోదీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "మోదీ పాలనలో 25 కోట్ల మంది బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, 12 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు, 4 కోట్ల మందికి గృహ వసతి కల్పించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించాలన్నది ఆయన కల. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు" అని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో 140 కోట్ల మంది ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా, 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

**ఆత్మనిర్భర భారత్ నుంచి సాంకేతికత వరకు** రక్షణ రంగంలో భారత్ సాధించిన ప్రగతిని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ నేడు మనమే సొంతంగా తయారు చేసుకుంటున్నాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సెమీకండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీ వరకు అన్నింటిపైనా అవగాహన ఉన్న ఏకైక నేత మోదీ" అని కొనియాడారు. స్టార్టప్‌ల ద్వారా యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదిగిందని, మహిళా సాధికారతకు –బేటీ బచావో– నుంచి –లఖ్‌పతి దీదీ– వరకు అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు.

**కాశీలో బాలాజీ ఆలయానికి స్థలం ఇవ్వండి**

తన ప్రసంగంలో భాగంగా ఆయన అయోధ్య రామజన్మభూమి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య వివాదాన్ని ప్రధాని నరేంద్ర మోదీ పరిష్కరించి, రామ మందిర కలను సాకారం చేశారని చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి "నేను చెప్పింది నిజమే కదా?" అని ప్రశ్నిస్తూ, అందరితో "జై శ్రీరామ్" అని గట్టిగా నినాదాలు చేయించారు. దీంతో వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ ఒక్కసారిగా ఆ నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. "నేను పవిత్రమైన తిరుమల శ్రీ బాలాజీ కొలువైన నేల నుంచి వచ్చాను. ఈ చారిత్రక కాశీ నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనుకుంటున్నాం. దీని కోసం 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరుతున్నాను" అని అన్నారు. ఈ ప్రకటనకు సభికుల నుంచి భారీ స్పందన లభించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం చరిత్రాత్మకమని, వారసత్వ సంపదను కాపాడుతూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం మోదీకే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు.

**ఏపీకి అండగా ఎన్డీఏ**

ఎన్డీఏ కూటమి బంధం విడదీయరానిదని చంద్రబాబు స్పష్టం చేశారు. "అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం మాకు అండగా నిలిచింది. సహకార సమాఖ్య స్ఫూర్తి మాకు కేవలం నినాదం కాదు, అది మా రోజువారీ అనుభవం. మేం కలిసే ఉన్నాం, భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం. మన ఐక్యతే దేశానికి బలం" అని పునరుద్ఘాటించారు. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం దేశానికి లభించిన గొప్ప అదృష్టమని, ఆ నాయకుడే నరేంద్ర మోదీ అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగానికి సభికులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# సామాన్యుల సింహ దాహాలు!!

మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) విభాగం ఇటీవల ఇస్కాన్ (కృష్ణ చైతన్య ఉద్యమ సంస్థ) నిర్వహించే ఈటరీ (మెస్‌లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మొదలైనవి)లపై దృష్టి పెట్టింది. ఇస్కాన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. అదొక అంతర్జాతీయ మత, ఆధ్యాత్మిక ఉద్యమం. లక్షలాది అనుయాయులు ఉన్న ఉద్యమమది. అయితే ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే లక్ష్యం స్పష్టంగా ఉన్నది: ఆహార కల్తీని నిరోధించడం. ఆయన దృష్టిలో ఎవరూ చట్టం కంటే ఉన్నతులు కాదు. ఇస్కాన్ సైతం అందుకు మినహాయింపు కాదు. అందుకే ఆ సంస్థ నిర్వహించే ఈటరీలపై దాడులు. ఎఫ్‌డీఏ కమిషనర్‌గా తుకారామ్ ముండే బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో వెలుగులోకి వచ్చిన ఆహార కల్తీ ఉదంతాలు, అంతకు ముందు 18 నెలల్లో బహిర్గతమైన అటువంటి మొత్తం ఉదంతాల కంటే చాలా చాలా అధికంగా ఉన్నాయి. మరి ప్రజలు ముండేను ఒక సింహంలా భావిస్తుండడంలో ఆశ్చర్యమేముంది? ఒక సూపర్‌కాప్ కథ ఆధారంగా రూపొందిన బాలీవుడ్ సినిమా 'సింఘమ్' ప్రేరణతో ముండేను ఒక నిజ జీవిత సింహం అని ప్రజలు పిలుస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యానికి హాని చేసే కల్తీ ఆహారపదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆయన చేపట్టిన చర్యల పట్ల ప్రజల ప్రతిస్పందనలో ఒక నిజం వెల్లడయింది. నిబంధనలు సరిగా పాటించని వ్యాపార సంస్థలు లైసెన్స్‌లు కోల్పోతామేమోనని భయపడుతున్నాయి. చట్టం తమకు సహాయకారిగా ఉన్నదనే ఆశాభావం ప్రజల్లో నిండుగా ఉదయించింది. ప్రభుత్వం ఎప్పుడో అడగవలసిన ప్రశ్నను ఒక అధికారి ఎట్టకేలకు అడుగుతున్నాడని వారు భావిస్తున్నారు: అసలు మీరు మాకు ఎటువంటి ఆహారాన్ని అందిస్తున్నారు? అనునిత్యం ఫలహారాలు, భోజనాలు ఇంటిలో కాక బయట హోటళ్లలో చేసేందుకు మనం అలవాటు పడిపోయిన రోజులివి. మిఠాయిలు, మాంసాహార వంటకాలకు ఆన్‌లైన్ ఆర్డర్లు ఇవ్వడానికి మనం బాగా అలవాటుపడిపోయాం. అవి భద్రమైనవని మనం విశ్వసిస్తున్నాం, నిరభ్యంతరకరంగా భుజిస్తున్నాం. అయితే ముండే నేతృత్వంలో ఎఫ్‌డీఏ సిబ్బంది నిర్వహిస్తున్న దాడుల్లో ఆహార భద్రతా నిబంధనలు ఎంతగా ఉల్లంఘనకు గురవుతున్నాయో దిగ్భ్రాంతికరంగా తేటతెల్లమవుతోంది. చట్టాలు లేకపోవడం వల్లనా ఈ పరిస్థితి? కాదు. చట్టాలు ఉన్నాయి. వాటిని అమలుపరచకపోవడమే అసలు సమస్య. మరి చట్టాలను అమలుపరుస్తున్న తుకారామ్ ముండే ప్రజలకు ప్రేమాస్పదుడు కావడంలో ఆశ్చర్యమేముంది?

ఆయన ఒక అసాధారణ వ్యక్తిగా కనిపిస్తున్నారు. నిబంధనలను సాధారణంగా వక్రీకరించే లేదా పూర్తిగా ఎంపిక చేసిన వాటిని మాత్రమే అమలుపరిచే, అసలు పూర్తిగా ఉపేక్షించే వ్యవస్థలో నిర్భయంగా చట్టాలను ఉపయోగించి సత్పరిపాలనను అందిస్తున్న అధికారి ఒక విప్లవశీలిగా కన్పించడం కద్దు. ముండే విషయంలో జరిగింది ఇదే. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న అధికారిని ఒక సూపర్ హీరోగా ఎందుకు భావిస్తున్నారు? ముండేకు అత్యున్నతస్థాయి అధికారాలు లేవు. అయినా తన పరిమిత అధికారాల వినియోగంతోనే సింహంగా పేరు పొందారు. పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారు వ్యవస్థలోని లోపాలను వాడుకుని తప్పించుకోవడాన్ని నిత్యం చూస్తున్న ప్రజలకు చట్టోల్లంఘనలను ఉపేక్షించని అధికారి ఒక హీరోలా కనిపించడం అసహజమేమీ కాదు. ప్రజా శ్రేయస్సుకై స్వార్థపర శక్తులను ఎదుర్కోవడం ముండేకు ఇదే కొత్త కాదు. తన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచీ ఆయన ఈ ధర్మ మార్గంలోనే నడుస్తున్నారు. ఎప్పుడూ ఎక్కడా రాజీపడకపోవడం వల్లే 21 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో 25సార్లు బదిలీ అయ్యారు! ఒక అధికారి తన బాధ్యతల నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ఉద్యోగ సోపానాలను అధిరోహించగలడు. అయితే ఉద్యోగ విధులు నిర్వర్తించడంలో అనివార్యంగా తీసుకోవల్సిన ప్రతి నిర్ణయం విషయంలోనూ దాని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని ముందుగా బాగా ఆలోచించవలసిన అగత్యమున్న వ్యవస్థలో నిజాయితీపరుడైన అధికారి మనుగడ సాగించగలగడం చాలా కష్టం. తాను తీసుకోబోయే నిర్ణయంతో ఎవరు ఆశాభంగం చెందుతారు? ఒక రాజకీయవేత్త ఆక్షేపణ తెలుపుతాడా? ధనబలం దండిగా ఉన్న వ్యాపారవేత్త ఎవరైనా అసంతృప్తితో ఫోన్ చేస్తాడా? ఏదైనా ఒక మత వర్గం వారు నిరసనకు దిగుతారా? పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉన్నత స్థాయిలో తమకు ఉన్న సంబంధాలను ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటారా? అసలు నిర్ణయాన్ని పూర్తిగా అమలుపరచకముందే బదిలీ ఉత్తర్వు వస్తుందేమో?! ఇటువంటి ప్రశ్నలు, సందేహాలతో సతమతమవ్వక తప్పని పరిస్థితులలో ఏ అధికారి అయినా దీక్షాదక్షతలతో ఎలా వ్యవహరించగలడు? ప్రభుత్వ వ్యవస్థలు తమ స్వతంత్రతను క్రమంగా కోల్పోతున్నాయి. ఎందుకని? ప్రతి ప్రభుత్వాధికారీ అవినీతిపరుడు అయినందువల్లకాదు. అలా భావించడం ఒక మూస పద్ధతిలో ఆలోచించడమే అవుతుంది. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షిస్తూ, చెప్పినట్లు చేసేవారిని అందలాలు ఎక్కిస్తున్న ఒక వ్యవస్థ సంబంధిత వ్యక్తులందరికీ ఒక శక్తిమంతమైన సందేశాన్ని పంపుతున్నది. 'స్వతంత్రంగా వ్యవహరించి అపాయాన్ని కొనితెచ్చుకోవద్దు' అని ఒక తీవ్ర హెచ్చరిక చేస్తున్నది. ప్రభుత్వ వ్యవస్థలో తరచూ అతి సులువుగా చేయగలిగే పని... అసలు ఏమీ చేయకపోవడమే. కష్టమైన పని ఏమిటంటే... చేయవలసిన పని చేయడమే!చేయవలసిన పని చేస్తున్నాడు కాబట్టే తుకారామ్ ముండేను ప్రజలు మౌనంగా మెచ్చుకుంటున్నారు. ఆయనకు మద్దతుగా ఒక పెద్ద రాజకీయ ఉద్యమానికి వారు ఉపక్రమించలేదు. ఇది గమనార్హం. తుకారామ్‌కు మరొక ఉన్నత బాధ్యతను అప్పగించాలని ఎవరూ డిమాండ్ చేయడం లేదు. అయితే ముండే నిర్వహిస్తున్న ప్రతి తనిఖీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రచారంలోకి వచ్చినప్పుడు, పేరు ప్రతిష్ఠలు ఉన్న ఒక సంస్థను ఆయన ప్రశ్నించినప్పుడు ప్రజలు ప్రతిస్పందిస్తున్నారు. వారిలో నిబిడీకృతంగా ఉన్న ధర్మాగ్రహం పురిగొల్పిన ప్రతిస్పందన అది, సందేహం లేదు.అవును, ఎట్టకేలకు ఎవరో ఒకరు ఏదో ఒకటి చేస్తున్నారు. భారతీయులు నియమ నిబంధనలను స్వతహాగా ఇష్టపడరని కాదు. వాటి అమలులో పక్షపాతాన్ని వారు కచ్చితంగా ఇష్టపడరు. ఈ సంస్థ ఎవరిది? ఎవరికి ఎవరు తెలుసు? ఆ సంస్థకు ఎంత పలుకుబడి ఉంది? దానిపై చర్య తీసుకుంటే ఏ రాజకీయపక్షం లేదా మత సమూహం అది తమకు వ్యతిరేకంగా తీసుకున్నదేనని నొచ్చుకుంటుంది? అన్న ప్రశ్నలే తలెత్తకూడదు. చట్టం అర్థవంతంగా ఉండాలంటే దానిని నిష్పాక్షికంగా అమలుపరచాలి. అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇదే తుకారామ్ ముండే సంచలనశీలత నిజమైన పాఠం. ఆయన తన బాధ్యతల నిర్వహణలో ఒక సింహంలా వ్యవహరిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. 'నిజ జీవిత సింహం' అని ఆయనను పిలుస్తున్నారు. అయితే ఈ ప్రశంసే ఆయన కథలో ఆశ్చర్యకరమైన విషయం కాదు. అసలు ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే అలాంటి వ్యక్తులే అన్ని అధికార స్థానాలలో ఉండాలని ప్రజలు ఎంతగానో పరితపిస్తుండడమే. ఆహార భద్రత అనేది తుకారామ్ ముండే ఎఫ్‌డీఏ ప్రధానాధికారిగా ఉండడంపై ఆధారపడి ఉండకూడదు. రెస్టారెంట్లు శుచి, శుభ్రత ఉన్న ఆహారాన్ని అందించడమనేది ఒక నిర్దిష్ట అధికారి దాడులు, తనిఖీలు చేస్తున్నాడనే విషయంపై ఆధారపడి ఉండకూడదు. కఠిన వైఖరితో వ్యవహరించే అధికారి ఉన్నప్పుడు మాత్రమే ఆహార కల్తీదారులు భయపడడం జరగకూడదు. ఆ అధికారి బదిలీ అయిన తరువాత కూడా వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి. ఇదే ఒక హీరోకు, ఒక వ్యవస్థకు మధ్య వ్యత్యాసం.

# మోదీ నిర్ణయాలు ప్రగతికి దిక్సూచి

సందర్భంగా వారణాసిలో "వాద్‌నగర్ సేవాయాత్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు వారణాసి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న చంద్రబాబుకు పండితులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం చంద్రబాబు, ఇతర ప్రముఖులు గర్భగుడిలో కాశీ విశ్వనాథునికి పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. పూజల ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు, యూపీ సీఎం యోగి కలిసి ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్ కుమార్ కూడా ఉన్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో జరిగిన ఈ కీలక కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## డీజే వాహనాలను అడ్డుకోవద్దన్న మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే గనులపై మైనింగ్ శాఖ దాడి..

సర్వే నిర్వహించారు. ఈ సోదాల సందర్భంగా.. మైనింగ్ నిర్వహణకు ఉపయోగిస్తున్న హెవీ యంత్రాలు, పొక్లెన్లు, రవాణా వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలపై మైనింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. నేమకల్లు గనుల్లో జరిగిన నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. మైనింగ్ చట్టాల ప్రకారం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అక్రమ తవ్వకాలపై విచారణ కొనసాగుతోందని, ఉల్లంఘనలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు:

వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## 4815.53 ఎకరాలకు మోక్షం

షరతులతో కూడిన పట్టాలు ఇచ్చారు. అవన్నీ కొన్నేళ్ల క్రితమే అన్యాక్రాంతమైపోయాయి. చేతులు మారిపోయాయి. పెద్దల ఆధీనంలోకి వెళ్లిపోయాయి. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం సదరు భూముల వివరాలు లేవు. రికార్డులు కూడా గల్లంతయ్యాయంటూ ఇప్పటికీ అంతా చెప్పు కుంటుంటారు. అయినా సరే అందుబాటులో ఉన్న అసైన్డ్, ఇతర భూములకు సంబంధించి ఇప్పుడు ఫ్రీహోల్డ్‌లో పెట్టారు. వాటి అర్హత బట్టి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. జాయింట్ కలెక్టర్ స్థాయిలో నిర్ణయం తీసుకోనున్నారు.

**ఈనామ్ భూములపై కసరత్తు** జిల్లాలో తాడేపల్లిగూడెం, నర్సాపురం నియోజకవర్గాల్లో ఈనామ్ భూములున్నాయి. వాటిని క్రమ బద్ధీకరించడానికి రెవెన్యూ శాఖ పెద్ద కసరత్తే చేసింది. భూములపై ఉన్న రైతులను గుర్తించింది. ఈనామ్ భూముల యజమాలను సంప్రదించింది. వారినుంచి అనుమతులు తీసుకుంది. ప్రస్తుతమున్న రైతుల పేరుతో క్రమబద్ధీకరించడానికి, రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడానికి అనుమతించేలా చర్యలు తీసు కుంది. క్షేత్రస్థాయిలో భూముల హద్దులతో పాటు, రైతులను గుర్తించడానికి సర్వేయర్ల బృందాన్ని నియమించారు. పరిశీలించి హద్దులతో సహా నివేదిక సిద్ధం చేశారు. రికార్డుల్లో నమోదు చేశారు. ఇలా ఈనామ్ భూములపై రెవెన్యూ శాఖ జిల్లాలో శక్తికి మించి కష్టపడింది. వివాదాలను ఒక కొలిక్కి తెచ్చింది. తాడేపల్లిగూడెంలోని తాళ్ల ముదునూరుపాడులో మాత్రం ఇప్పటికీ సమస్యకు పరి ష్కారం లేకుండా పోయింది. భూయజమాని అందుబాటులో ఉండడం లేదు. దాంతో భూములు అనుభవిస్తున్న రైతులకు, భూయజమానికి మధ్య సంప్రదింపులు లేవు. దాంతో రెవెన్యూ శాఖ సైతం ఏమీ చేయలేకపోతోంది. జిల్లాలోని మిగిలిన అసైన్డ్, ఇతర ఈనామ్ భూములను రెవెన్యూశాఖ గుర్తించింది. సర్వే నంబర్లతో సహా రికార్డులను సిద్ధం చేసింది. వాటికి ఫ్రీహోల్డ్ నుంచి విముక్తి లభించనుంది.

## జీవీఎంసీ ఎన్నికలకు సిద్ధం కావాలి

వార్డు స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం మరింత బలోపేతం కావాలన్నారు. కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీ సూచించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ఐక్యత ఉంటేనే సంస్థాగతంగా బలపడతామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ పరిశీలకుడు ఎంఏఏ షరీఫ్, నియోజకవర్గ పరిశీలకుడు కిమిడి రామమల్లిక్ నాయుడు, పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడే వెంకట పట్టాభి, లొడగల కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేద్దాం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి విజయం సాధిద్దాం: ఎస్.బి. అంజాద్ భాష
### కడప నార్త్ జోన్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపు

కడప నగర నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్ గారి ఆధ్వర్యంలో కడప నగరంలోని శివలింగం బీడీ ఫ్యాక్టరీ సమీపం నందు కడప నార్త్ జోన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు వైసీపీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, సీఈసీ సభ్యులు కే. సురేష్ బాబు, మాజీ మేయర్ పాకా సురేష్, సీఈసీ సభ్యులు యానాదయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.బి. అంజాద్ భాష గారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. 'వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' కార్యక్రమం ద్వారా గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రస్తుత ప్రభుత్వ పాలన మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. డివిజన్ స్థాయి నుంచి జోన్, నియోజకవర్గ స్థాయి వరకు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ సిద్ధం**

స్థానిక సంస్థల ఎన్నికలను బలంగా ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని అంజాద్ భాష గారు అన్నారు. ప్రతిపక్షం మనకు కొత్త కాదు. 2014లో పార్టీ విజయం సాధించకపోయినా ఎవరూ అధైర్యపడలేదు. కలిసికట్టుగా పనిచేసి 2019లో ఘన విజయం సాధించాం. అదే స్ఫూర్తితో మరోసారి ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయ భేదాలు చూడకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని, ప్రజా సేవే పరమావధిగా పనిచేశామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే అధినేత. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడమే మన లక్ష్యం. డివిజన్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలి అని అంజాద్ భాష అన్నారు. కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని అంజాద్ భాష ఆరోపించారు. రెండేళ్ల పాలనలో అవినీతి పెరిగిపోయిందని, మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. "అధికారం శాశ్వతం కాదు. ప్రజల తీర్పే అంతిమం. స్థానిక ఎన్నికల్లో పార్టీ నియమించిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ



వైఫల్యాలతో పాటు సూపర్ సిక్స్ సహా 143 హామీల అమలుపై ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయాలని, వైఎస్సార్‌సీపీ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు.

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి** డీఎస్సీ అక్రమాలపై నిష్పాక్షికమైన సీబీఐ విచారణ జరిపించాలి. నోటిఫికేషన్ నుంచి నియామకాల వరకు జరిగిన ప్రతి అంశాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలి" అని డిమాండ్ చేశారు.

డీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల బాధ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతూ, అవకతవకలకు నైతిక బాధ్యత వహించి మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, సచివాలయ అధ్యక్షులు, సచివాలయ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు..



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 17 కడప జిల్లా.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అలనాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారికంగా విశ్వకర్మ జయంతి వేడుకలకు జీవో తీసుకొచ్చారని వైయస్సార్ పి విశ్వకర్మ మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ పేర్కొన్నారు. మా కులవృత్తి అయినటువంటి రాతి బొమ్మలకు కుప్పడం అని చెక్కి వాళ్ళని పాండవులకు ఆయుధాలు తయారు చేసినటువంటి జాతి ఉందని మాకు అలాగే మా వృత్తిని మేము కొనసాగించుకుంటూ నారాయణమ్మ మాట్లాడుతూ ఎంతో గౌరవం ఇచ్చినటువంటి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కడప మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, కడప మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ భాష జగన్మోహన్ రెడ్డి ఎన్నడూ కూడా కులము చూడలేదు మతము చూడలేదు ప్రాంతము చూడలేదు పార్టీని చూడలేదు ప్రతి ఒక్క బీసీ కులానికి వారిని న్యాయం చేశారని అలా ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విశ్వకర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పీఎం విశ్వకర్మ రుణాలను సద్వినియోగం చేసుకోండి: ఎంఎస్ఎంఈ ఏడీ డి. వీరయ్య



**వెలుగోడు సెప్టెంబర్ 17 (నంది పత్రిక):** సాంప్రదాయ వృత్తిదారులను, చేతివృత్తుల కళాకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకం రుణాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ డి. వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం వెలుగోడు మండల పరిషత్ కార్యాలయంలో పీఎం విశ్వకర్మ రుణాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటీర, చేతివృత్తుల వారికి ఈ పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ సమావేశానికి నంద్యాల జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన లబ్ధిదారులు తమ రుణ దరఖాస్తులను బ్యాంక్ అధికారులకు నేరుగా అందజేశారు. అనంతరం బండి ఆత్మకూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... బ్యాంకుల ద్వారా మంజూరయ్యే రుణాలను లబ్ధిదారులు వ్యాపారాభివృద్ధికి వాడుకొని, సకాలంలో వాయిదాలు చెల్లించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు యామిని, జిల్లా పరిశ్రమల ఐపీఓ శివప్రసాద్, బ్యాంక్ అధికారులు, అలాగే డిఈఏ ఫండ్ ఆఫ్ ఆర్బీఐ సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకరయ్య, విజయరాజు, రాజు, శివ నాగరాజు, అబ్దుల్లా, సునీల్ కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# రూ. 1.51 కోట్లతో టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధి:






### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్
### ఘనంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్
### రైతులు, వ్యాపారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
### మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 17 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని హంగులతో ఆధునీకరించి వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని రూ. 151.00 లక్షల (రూ. 1.51 కోట్లు) వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

**రూ. 151 లక్షలతో చేపట్టే ప్రధాన పనులు**

ఆఫీస్ భవనం, కాంపౌండ్ వాల్, జి.ఐ షీట్స్ నిర్మాణం.

టేక్కే మార్కెట్ యార్డు ముందు భాగమున ఉన్న 20 దుకాణాల (షాపుల) పునర్నిర్మాణం( మరమ్మత్తులు) . యార్డు ఆవరణలో సి.సి. రోడ్లు మరియు కొత్తగా 9 షాపుల నిర్మాణం. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, మార్కెట్ యార్డుల పటిష్టత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన షాపులను తిరిగి నిర్మించడంతో పాటు, నూతన దుకాణాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా వ్యాపార కార్యకలాపాలు మరింత పుంజుకుంటాయని అన్నారు . నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ రైతులు, వ్యాపారుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మార్కెట్ యార్డును జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, అడ్వకేట్ రామచంద్రరావు, వైస్ చైర్మన్ దివ్యాల రంగ ప్రసాద్ , కోమలి మధు, మునియార్ ఖలీల్, స్వామి నాయక్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు , పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు, నంద్యాల వ్యవసాయ శాఖ ఏడీఏ తదితరులు పాల్గొన్నారు.





# విశ్వకర్మ భగవానునికి ఘన నివాళులర్పించిన కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు.



శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని కడప ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గారు విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సృష్టి నిర్మాణానికి మూలపురుషుడైన విశ్వకర్మను స్మరించుకుంటూ, తమ అద్భుత నైపుణ్యంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతున్న శిల్పులు, చేతివృత్తుల కళాకారులు, విశ్వబ్రాహ్మణులు మరియు శ్రామిక సోదరులందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. చేతివృత్తుల వారి సంక్షేమానికి, వారి కళా నైపుణ్యాల గౌరవానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# కడపలో ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలువిశ్వబ్రాహ్మణులు, కంసాలులు, శిల్పులు, కార్పెంటర్లు పెద్ద ఎత్తున హాజరువిశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలుసృష్టి, నిర్మాణం, శిల్పకళకు ప్రతీకగా శ్రీ విశ్వకర్మదేవతల ఆయుధాలు, భవనాలు, నగరాల నిర్మాణకర్తగా విశ్వకర్మకు పురాణాల్లో గుర్తింపువిశ్వకర్మ వర్గాల సంప్రదాయ వృత్తులు, నైపుణ్యాలకు ప్రత్యేక గౌరవంసమాజ నిర్మాణంలో విశ్వకర్మ వర్గాల సేవలు చిరస్మరణీయంవేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాఎమ్మెల్సీ రామచంద్రారెడ్డివిశ్వకర్మ వర్గాల ప్రతినిధులతో కలిసి జయంతి వేడుకలువిశ్వకర్మ జయంతికి ప్రభుత్వ గుర్తింపు తీసుకురావడంలో వైఎస్ జగన్ కృషివిశ్వకర్మ వర్గాల విజ్ఞప్తిని గుర్తించి ప్రభుత్వపరంగా జయంతి నిర్వహణకు గతంలో జీవో జారీవిశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మ వర్గాలందరికీ నేతల జయంతి శుభాకాంక్షలు విశ్వకర్మ వర్గాల అభివృద్ధికి అండగా ఉంటామని నేతల హామీ. పాల్గొన్న :– రాజ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పులి సునీల్ కుమార్ గారు . మాజీ మేయర్ పాక సురేష్ గారు .



# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న రంగనాథ్ మాస్టారు

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఎంవీఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**డోన్: నంది పత్రిక సెప్టెంబర్ 17** విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, పేద మరియు బాల కార్మిక కుటుంబాల పిల్లలను విద్య వైపు నడిపించడంలో విశేష సేవలందించిన రంగనాథ్ మాస్టర్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిన సందర్భంగా ఎంవీఫ్ (ఎంవీ ఫౌండేషన్ ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. 2002 బ్యాచ్‌లో బాల కార్మికుల నిర్మూలన కోసం నిర్వహించిన విద్యా కార్యక్రమాల్లో రంగనాథ్ సార్ అందించిన సేవలను తాము ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. అప్పట్లో విద్యకు దూరంగా ఉన్న బాల కార్మికులను బడికి తీసుకురావడంలో, వారిలో చదువుపై ఆసక్తి కల్పించడంలో రంగనాథ్ సార్ ఎంతో శ్రద్ధతో పనిచేశారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బాల కార్మికుల కోసం పనిచేసిన అదే సేవాభావం, అంకితభావాన్ని నేటికీ కొనసాగిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు బేసిక్స్ బలంగా నేర్పించడం, పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం, గురుకుల పాఠశాలలు, ఏపీ ఆర్ ఎస్, ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా మార్గదర్శకత్వం చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పట్టణాలకు సమీపంలో ఉన్న గ్రామాల నుంచి కూడా అనేక మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పరిస్థితి ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు రంగనాథ్ సార్ చేస్తున్న కృషి అభినందనీయమని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఆయన మార్గదర్శకత్వంతో అనేక మంది విద్యార్థులు మంచి పాఠశాలలు, గురుకులాలు మరియు ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. "గురువు బోధించేది కేవలం పాఠ్యపుస్తకంలోని పాఠాలు కాదు.. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం. ఒక గురువు చూపిన మార్గం ఒక విద్యార్థి భవిష్యత్తును, తద్వారా ఒక కుటుంబ భవిష్యత్తును మార్చగలదు" అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. "చదువు మధ్యలోనే ఆగిపోవద్దు.. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి" అనే ఆలోచనతో రంగనాథ్ సార్ నిరంతరం విద్యార్థుల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. 2002లో తమకు బోధించిన గురువుగా మాత్రమే కాకుండా, నేటికీ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడిగా రంగనాథ్ సార్‌ను సన్మానించడం తమకు ఎంతో గర్వంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, లక్ష్మీనాయుడు టెక్నికల్ ఆఫీసర్ శివన్న, అప్పటి గురువు వెంకటేశ్వర్లు సార్, రామాంజనేయులు పి. నరసింహ, మహేష్, రవీంద్ర తదితరులు పాల్గొని రంగనాథ్ సార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో, ఉపాధ్యాయుల సేవలను గుర్తించడంలో, ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు అందించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి జీవితంలో గురువు చూపే మార్గం చిరస్థాయిగా నిలుస్తుంది. అలాంటి గురువు సేవలను గుర్తించి గౌరవించడం.. విద్యకు మనం ఇచ్చే నిజమైన గౌరవం.



## ఏ ఈ నాగరాజు ను ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానం



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 17**జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రమును అందుకున్న డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు గౌడ్ ను అవార్డు అందుకున్న సందర్భంలో పురస్కరించుకొని వివిధ ప్రజాసంఘాల నాయకులు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివన్న సంకల్ప రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మధు శేఖర్ బాబు దళిత సంఘం నాయకులు గార్లపాటి నాగన్న బీసీ బడుగు బలహీన వర్గాల సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, రమణయ్య, నాగరాజు,రాంబాబు, ఏసు పాదం,కాల్వ ఓం నారాయణ, అందరూ కలిసి నాగరాజుకు ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా పేద ప్రజలకు వినియోగ దారులకు గత 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సామాజిక సేవలు అందిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు జాతీయస్థాయిలో వినియోగదారుల సంఘాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్గనైజేషన్ పుట్టపర్తి నందు ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి సమావేశంలో ఏఈ నాగరాజును గుర్తించి జాతీయస్థాయి అవార్డును ప్రశంసా పత్రమును అందజేశారని అందుకుగాను ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది భవిష్యత్తులో ఎన్నో అవార్డులు పొందాలని వారు తెలియజేశారు.

## రైతుల నమ్మకాన్ని నిలబెడతా : ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి

**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 17** రాష్ట్రంలోని ప్రతి రైతుకు సకాలంలో తక్కువ ధరలకే నాణ్యమైన విత్తనాలను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. విత్తన సరఫరాలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోనేందుకు ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి రైతులు వ్యవసాయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజా వేదికలో చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంట రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. గతంలో రైతులు విత్తనాల కోసం పడ్డ ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రతి సీజన్లో ముందస్తు ప్రణాళికలతో నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రతి రైతు సమస్యను ఓపికగా విన్న చైర్మన్ వాటిని తక్షణమే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వై.పి సీడ్స్ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హజ్ యాత్ర కు మహిళలకు మెహ్రాం విభాగంలో 500 సీట్లు కేటాయింపు

### ఈనెల 23 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ.

### మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి,సెప్టెంబరు17. నంది పత్రిక:** హజ్2027 యాత్రకు సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకునేందుకు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఏర్పాట్లను పూర్తి చేసిందని మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెహ్రాం విభాగం కింద 500 హజ్ సీట్లనుకేటాయించేందుకు అవకాశం కల్పించిచినట్లు గురువారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మెహ్రాం తోడుగా హజ్ యాత్రకు వెళ్లాలనుకున్నప్పటికీ, పాస్పోర్ట్ లేదా ఇతర కారణాల వల్ల గతంలో దరఖాస్తు చేసుకోలేక పోయిన అర్హత కలిగిన మహిళా యాత్రికులకు ఈ ప్రత్యేక కేటగిరీ ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. అక్టోబర్ 7వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ తుది గడువుగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా యాత్రికులు ఒఒఒ.ష్టుయిఎశీఎఎ్‌వవ.స్త్రశీజ.ఱఅ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులందరూ హజ్2027 యాత్రకు సంబంధించిన నిబంధనలు, అర్హతలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రానికి చెందిన, అర్హత కలిగిన మహిళా హజ్ యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

## ధర్నా కార్యక్రమాన్ని జయ ప్రధం చేయండి.

### రైతాంగ సమస్యలు - కరువు మండలంగా ప్రకటించాలి.

### ఎపి రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటీ డిమాండ్



**బేతంచెర్ల సెప్టెంబర్ 17 ( నంది పత్రిక ).** ఖరీఫ్ సీజన్లో, బేతంచెర్ల మండలములో అతి తక్కువ వర్ష పాతం నమోదైనది. అర కొర కురిసిన వానాల వల్ల, రైతులు సాగు వేసిన పంటలన్నియు ఎండి పోయాయి. కనుక బేతంచెర్ల ను కరువు మండలంగా ప్రకటించి, రైతులను ఆదు కోవలయునని, రైతు సంఘం జిల్లా ఉపాదుక్షులు వి.సుబ్బ రాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందు కొరకై 18/9/2026 శుక్రవారం నాడు బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో,మండలం లోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని, మన బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, కరువు మండలంగా ప్రకటించే వరకు, రైతు సంఘం ఆధ్వర్యంలో కలిసి పోరాడి సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. గురువారం నాడు మండలంలోని ఆర్ఎస్. రంగాపురం గ్రామం, శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి ముఖ ద్వారం దగ్గర, రైతు సంఘం బేతంచెర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సి.మద్ధిలేటి స్వామి,పి.రామ మోహన్ ల ఆధ్వర్యంలో ఆటో జాతాను గురువారంనాడు నిర్వహించారు. సంఘం సీనియర్ నాయకులు నీలి కిష్టన్న,మండల ఉపాధ్యక్షులు కె.శేషి రెడ్డి, వెంకట సుబ్బయ్య, రాముడు,మహబూబ్ బాష తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీ ఫ్లోరోసెన్స్ గైడెడ్ , రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

### ఛాతీ క్యాన్సర్ శస్త్రచికిత్సలో కొత్త యుగం. క్యాన్సర్ తో పాటు రోగి జీవితాన్ని మెరుగు పరచడమే ఆధునిక చికిత్స లక్ష్యం. డాక్టర్ రాజేష్ గౌడ్.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 17 ( నంది పత్రిక )** సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య సేవల్లో అనూహ్యమైన మార్పులు సంభవిస్తున్నాయని ఫ్లోరోసెన్స్ గైడెడ్,రోబోటిక్ టెక్నాలజీ తో క్యాన్సర్ చికిత్స లో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి అని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ ,రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. నంద్యాలలోనీ సూరజ్ గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోగులు ఏదైనా ఆపరేషన్స్ చేయించుకుంటే చాలా రోజులు ఆసుపత్రిలోనే వైద్యం తీసుకునే వారన్నారు. ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోగి త్వరగా కోలుకొని,వారం లోపు ఇంటికి వెళ్ళే విధంగా వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రోగులకు ఆపరేషన్లు గతంలో చేసినప్పుడు కొన్ని ఇబ్బందులు ఉండేవని ప్రస్తుతం రోగి జీవితం మెరుగుపరిచే విధంగా వైద్యసేవలు ఉన్నాయన్నారు. గత దశాబ్దంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో, నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా, రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడం కూడా ఈ మార్పులో అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో ఒకటి రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ. ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయి అన్నారు. హై-డెఫినిషన్ 3ఐ విజన్, ట్రిమర్-ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలను అనుకరించే యంత్రాల ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చు అన్నారు. సాధారణంగా చెప్పాలంటే, పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎఎ చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారు. దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు, తక్కువ రక్తనష్టం కలుగుతుంది అన్నారు.

ఇంకా స్మార్ట్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయి అని పేర్కొన్నారు.

**మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ.** మహిళల క్యాన్సర్లలో, ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్లలో, రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోంది. రాడికల్ హిస్టరెక్టమీ ,ఎలింప్ నోడ్ డిసెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చు అన్నారు. గతంలో 45 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేది; ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చు అన్నారు.

**రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ** రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోంది. ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్ లింఫ్ నోడ్స్ ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి అన్నారు. దీని వలన అవసరమైన లింఫ్ నోడ్స్ను మాత్రమే ఖచ్చితంగా తొలగించవచ్చు. గతంలో లాగే అన్ని లింఫ్ నోడ్స్ తొలగించాల్సిన అవసరం తగ్గి, చేతి వాపు, నొప్పి ఇతర సమస్యలు గణనీయంగా తగ్గుతాయి అన్నారు. ఇది రోగి జీవన నాణ్యతను మరింత మెరుగుపరుస్తుంది అన్నారు

**యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు** ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ మరియు అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది. ప్రోస్టేట్ మరియు బ్లాడర్ క్యాన్సర్లలోపెల్విక్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేది. ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైన నిర్వు ప్రిజర్వేషన్ సాధ్యమై,యూరినరీ కాంటినెన్స్ సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చు అన్నారు. కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ వలన పార్టీ ఎల్ నెఫ్రెక్టోమి ఎక్కువగా చేయగలుగుతున్నాం. అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి, మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోంది.

దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చు. అడ్రినల్ ట్యూమర్లలో కూడా తక్కువ రక్తనష్టం, చిన్న గాయాలు, వేగవంతమైన కోలుకోవడం వంటి ప్రయోజనాలతో సురక్షితంగా శస్త్రచికిత్సలు చేయవచ్చు.

**కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఖచ్చితత్వం** కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది. ట్యూమర్ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు



పెర్మనెంట్కొ కొలొస్టమీ అవసరం లేకుండా చేయగలుగుతున్నాం అన్నారు. స్మార్ట్ స్టాప్ లర్ ఫైర్ టెక్నాలజీ తో బౌల్ ఎండ్ ను మరింత సురక్షితంగా కలపవచ్చు,లీకేజ్ ప్రమాదం తగ్గి, మెరుగైన నిర్వు ప్రిజర్వేషన్ వలన అన్నివిధాల రోగులకు కూడా బాగుంటుంది అన్నారు.

**ఛాతి క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో కొత్త యుగం**

ఛాతి శస్త్రచికిత్సలలో కూడా ఇప్పుడు పెద్ద కోతలు వేసే రోజులు పోయాయి. గతంలో లంగ్ సర్జరీ కోసం చెస్ట్ ఓపెన్ చేసి 710 రోజులు ఆసుపత్రిలో ఉండేవారన్నారు. ఇప్పుడు 8 ఎఎ చిన్న పోర్ట్స్ ద్వారానే సురక్షితంగా లంగ్ సర్జరీ చేస్తున్నామని అన్నారు.

**ఫైర్ఫ్లై టెక్నాలజీ క్యాన్సర్ను వెలుగులో చూపించే సాంకేతికత** ఈ టెక్నాలజీ అనేది మరో అద్భుతమైన టెక్నాలజీ. ప్రత్యేక డై ఇంజెక్షన్ తర్వాత క్యాన్సర్ టిష్యూలు లేదా లింఫాటిక్ మార్గాలు గ్లో అవ్వడం ద్వారా వాటిని మరింత స్పష్టంగా గుర్తించవచ్చు. సెంటినెల్ లింప్ నోడ్ మ్యాపింగ్ కూడా మరింత ఖచ్చితంగా చేయగలుగుతున్నాం అన్నారు.

**రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు**

తక్కువ నొప్పి తక్కువ రక్తనష్టంతక్కువ ఆసుపత్రి రోజులు త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం మెరుగైన జీవన నాణ్యత తక్కువ మచ్చలు కుటుంబ, భావోద్వేగ మరియు ఆర్థిక ఒత్తిడి తగ్గడంఈ విధంగా రోబోటిక్ మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి. "క్యాన్సర్ను నయం చేయడమే కాదు, రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యం అని పేర్కొన్నారు.

## మాదిగ నాగన్న పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్

### గుండాల ఈశ్వరయ్య మాదిగ




**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 17** గుండాల ఈశ్వరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ జాతీయ నాయకుల ఆధ్వర్యంలో డోన్ మండలం చనుగొండ్ల గ్రామంలో మాదిగ నాగన్న పై దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేస్తూ..డోన్ లో శేగు టాకీస్ నుండి డీఎస్పీ కార్యాలయం వరకు ధర్నా చేశారు. డోన్ మండలం చనుగొండ్ల గ్రామంలో మాదిగ నాగన్న పై అదే గ్రామానికి చెందిన తలారి బోయ పుల్లన్న కుమారులు 1) తలారి బోయ రాజు 2) తలారి బోయ వెంకటేశులు అను వ్యక్తులు మాదిగ నాగన్నను కులం పేరుతో దూషిస్తూ కట్టెలతో దాడి చేసి గాయపరిచారు. మాదిగ నాగన్న పై దాడి చేసిన వ్యక్తులను చట్ట పరంగా శిక్షించి రిమాండ్ కు పంపాలని నాగన్న కుటుంబానికి పూర్తిగా రక్షణ కల్పించాలని కోరుతూ డోన్ డీఎస్పీ కార్యాలయం ఉద్యోగికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి కేశవయ్య, మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్పి చినరాయుడు, మాదిగ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు పులి పెద్దయ్య, మాదిగ ఎంఎస్పి డోన్ మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ నాయకులు గుమ్మకొండ నాగేంద్ర, మాదిగ ఎం ఎస్ పి మండల సీనియర్ నాయకుడు రాము, మాదిగ వలసల వెంకటేష్, వెంకటాపురం గట్టు మాదిగ, వెంకట్ నాయన పల్లి మద్దయ్య, మాదిగ చిన్న, మల్కాపురం మద్దయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# యువత భవితకు భరోసా కార్యక్రమం లో పాల్గొన్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** గత వైసీపీ ప్రభుత్వంలో సరైన ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్రంగా నష్టపోయారని ఎంపీ బస్తిపాటి నాగరాజు మండిపడ్డారు. నగరంలోని అబ్బాస్ నగర్ లో గల రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు కలిపిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుగా సాగుతున్నారన్నారు.. ఇప్పటికే సుమారు 7 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామని, ఇక పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి, ఉపాధ్యాయ నియామక పరీక్ష కి మధ్య ఉన్న తేడా తెలియని జగన్, డిఎస్సీ పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.. ప్రభుత్వం డిఎస్సీ నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకునేలా దీర్ఘకాలిక ప్రణాళిక







### తాగునీటి వృథాను అరికట్టి లీకేజీలను తక్షణమే సరిచేయాలి

### కర్నూలు, నంద్యాల జిల్లాలకు తాగునీటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కర్నూలు/నంద్యాల, సెప్టెంబర్ 17:-** కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అవసరమైన రిజర్వాయర్ల నిర్మాణానికి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, తాగునీరు, నీటిపారుదల తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి వాల్మీకి, ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల సద్వినియోగానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమన్నారు. కృష్ణా నది ద్వారా సముద్రంలోకి వెళ్తున్న నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. గుండ్రేవుల ప్రాజెక్టు రాష్ట్రాల మధ్య అంశంగా ఉన్నందున తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఎస్ఆర్‌బీసీ పరిధిలో రెండు జిల్లాలకు అవసరమైన నీటి కేటాయింపులు, నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలపై దృష్టి సారించాలన్నారు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 854 అడుగులకు చేరుకునేలోపే గోరుకల్లు, అవుకు తదితర రిజర్వాయర్లు, చెరువులను పూర్తి స్థాయిలో నింపుకునేలా ముందస్తు నీటి నిర్వహణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**తాగునీటి వృథాకు అడ్డుకట్ట వేయాలి** కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో నీటిని పొదుపుగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. పైప్‌లైన్లు, కుళాయిల వద్ద ఏర్పడే లీకేజీలను నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు పర్యవేక్షణతో నీటి వృథాను అరికట్టాలని కోరారు.

**తాగునీటి అవసరాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**

గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న నిధులు పరిమితంగా ఉన్నందున కర్నూలు, నంద్యాల జిల్లాలకు ప్రభుత్వం తక్షణ సహాయ నిధులు కేటాయించాలని జడ్పీ చైర్మన్ కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ సభ్యుల ఏకాభిప్రాయంతో జిల్లా పరిషత్‌లో తీర్మానం చేసినట్లు తెలిపారు.

**కరువు పరిస్థితులపై రైతులకు అండగా నిలవాలి**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించడంతో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించాలని జడ్పీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు సమావేశంలో ప్రతిపాదించారు. పంట నష్టపోయిన రైతులకు సహాయం, ఉపాధి హామీ పనిదినాల పెంపు, అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు, రైతులకు రుణాలు, పంటల బీమా సదుపాయం కల్పించడం తదితర అంశాలపై ప్రభుత్వానికి తీర్మానాలు పంపించాలని నిర్ణయించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో సాగు పంటలకు నీరు అందించే అవకాశం లేదన్నారు. అయితే, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ తెలుగు గంగ, ఎస్ఆర్‌బీసీ, కే.సీ. కెనాల్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో సాగవుతున్న పంటల విస్తీర్ణం తదితర వివరాలను ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, ప్రతి రైతు పంటల బీమా చేసుకోవడంతో పాటు ప్రతి పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. డోన్ వాటర్ గ్రిడ్ ద్వారా 138 గ్రామాలకు తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయగా, ప్రస్తుతం 90 గ్రామాలకు నీరు అందిస్తున్నామని, అక్టోబర్ చివరి నాటికి అన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో నీటిని అందించేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. పగిడ్యాల, నందికొట్కూరు మండలాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీశైలం జలాశయానికి సాధారణంగా ప్రతి సంవత్సరం సుమారు 600 టీఎంసీల వరకు నీరు చేరుతుండగా, ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 215 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని, అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ పొదుపుగా వినియోగిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

# విద్యుత్ మీటర్స్ రీడర్స్ కు కనీస వేతనాలు ఇవ్వాలి

### ప్రత్యామ్నాయ పని,ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ మునెప్ప



**కర్నూల్ సిటీ నందిపత్రిక** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఒప్పంద విద్యుత్ మీటర్ రీడర్స్ లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు ఏఐటీయూసీ అనుబంధం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ లీడర్స్ యూనియన్ జిల్లా సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ నెలలో 11 రోజుల పని దినాలలో పని చేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ కు కనీస వేతనాలు అందడం లేదని సుప్రీంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనాలు అమలు చేసి మిగిలిన రోజుల్లో ప్రత్యామ్నాయ పనుల్లో విద్యుత్ మీటర్ రీడర్స్ ను ఉపయోగించుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేదని ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్టర్లు మారుతూ వారికి చెల్లించాల్సిన పి ఎఫ్ ఈఎస్ఐ అరాకొర చెల్లిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ తరంగంలో సంస్కరణల పేరుతో కార్పొరేట్ కర్ణ చేస్తూ ఉద్యోగులను తొలగించాలని ఆలోచన విరమించుకొని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఒప్పంద ఉద్యోగులను సంస్థలో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన తిరుపతిలో జరిగే రాయలసీమ జిల్లాల విద్యుత్ మీటర్ లీడర్స్ జోన్ మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏ ఐ టు సి జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి అనంతపురం జిల్లా కార్యదర్శి సలీం సత్యసాయి పుట్టపర్తి జిల్లా కార్యదర్శి దస్తగిరి, కర్నూలు జిల్లా విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు ప్రధాన కార్యదర్శి హమీద్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావం తో జిల్లాలో నీటి ఎద్దడి నివారించాలని వినతి:-ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు లోని జిల్లా పరిషత్ కార్యాలయం లొ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా కలెక్టర్లు డాక్టర్ . ఏ. సిరి. రాజకుమారి , ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎల్నినో ప్రభావంతో జిల్లాలో వర్షాలు రాక అనేక గ్రామాలలో అన్నిటి ఎద్దడి ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పెట్టవలసిన చర్యలు త్వరలో చేపట్టి జిల్లాలోని గ్రామాలకు నీటి సరఫరాని అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### - స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### - వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ డాక్టర్ దార సుధీర్

**కొత్తపల్లి – నంది పత్రిక :** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల సిద్ధం కావాలని వైఎస్ఆర్సిపి నందికొట్కూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ దార సుధీర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయన గురువారం మండల కేంద్రం కొత్తపల్లిలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కే సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్తను గుర్తిస్తూ వారికి బాధ్యతలు అప్పగించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి, వెన్నుపోటు రాజకీయాలు మరియు పాలనలో చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రతి గడపకు తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో నందికొట్కూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతం చేసి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అనంతరం నియోజకవర్గంలో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, మండల, గ్రామ పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు ఐడెంటిటీ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ నాయకులు గౌర జనార్దన్ రెడ్డి, మహబూబ్ బాషా, రహంతుల్లా నారాయణ రెడ్డి,రామ సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, మహమ్మద్ గౌస్,లింగారెడ్డి అచ్చిరెడ్డి, నక్క సంపత్, మాజీ సర్పంచ్ మారెన్న వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వినాయకునికి ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పట్టణంలోని గణేష్ సర్కిల్ మరియు బోయగిరి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ సందర్శించారు.ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను గుడిసె కృష్ణమ్మ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వీరేష్, నాగరాజ్, ఓంకార్ , సవారి, చంద్ర, ముని, వెంకటేష్ ,భక్తులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి వెళ్లిన వ్యక్తి మృతి



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 17** డోన్ మండలం, ఓబులాపురంగ్రామంలో వినాయక నిమజ్జనానికి గ్రామస్తులతో కలిసి వెళ్లిన రామాంజనేయులు మృతి చెందిన ఘటన ఓబులాపురం గ్రామంలో విషాదం నింపింది. గ్రామస్తుల సమాచారం ప్రకారం.. బుధవారం రాత్రి వినాయక నిమజ్జనం కోసం రామాంజనేయులు గ్రామస్తులతో కలిసి నీటి కుంట వద్దకు వెళ్లారు. విగ్రహ నిమజ్జనం అనంతరం గ్రామస్తులంతా తిరిగి వెళ్లిపోయారు. అయితే రామాంజనేయులు మాత్రం కనిపించకుండా పోయారు.గురువారం ఉదయం నీటి కుంటలో రామాంజనేయులు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. నిమజ్జనం సమయంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో మునిగి మృతి చెంది ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం 3.76 లక్షలు



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండల పరిధిలోని కొలనుభారతి దేవి క్షేత్ర అమ్మవారి హుండీ ఆదాయం రూ.3,76,373 వచ్చిందని శ్రీశైలం దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములు అన్నారు. గురువారం శివపురం సమీపంలోని కొలనుభారతి క్షేత్ర ప్రాంగణంలో దేవాదాయఅధికారి కార్తీక్ ఆధ్వర్యంలో అమ్మవారి హుండీ లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా సహాయ కార్యనిర్వహాణాధికారి. స్వాములు మాట్లాడుతూ మాట్లాడుతూ గడిచిన 7 నెలల 15 రోజుల కాలమునకు హుండీని లెక్కింపుచేశామన్నారు. ఇందులో రూ.3,76,373 ఆదాయం వచ్చిందన్నారు. దీంతో పాటు 300 మిల్లి గ్రాముల బంగారు, 25 గ్రాముల వెండి అమ్మవారికి భక్తులు సమర్పించుకున్నారన్నారు. అయితే ఫిబ్రవరిలో హుండి లెక్కించగా రూ.2,17,635 వచ్చిందని ఇప్పుడు రూ.1,58,738 అదనపు ఆదాయం వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో భద్రపరుస్తామన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు దేవిక, సిబ్బంది. శివ సేవకులు పాల్గొన్నారు.

## నంద్యాలలో అఖిలపక్ష ఐక్యవేదిక సమరభేరి

### అర్ ఏ అర్ ఎస్ నూనెపల్లె మార్కెట్ యార్డు స్థలాల పరిరక్షణకు పోరుబాట

### మద్దిసుదర్శన్ నగర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ..

### సంతకాల సేకరణకు వెల్లువెత్తిన ప్రజానీకం



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 17 ( నంది పత్రిక )** రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే దేశ ఆహార భద్రతకు పునాది అని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదని అఖిలపక్ష ఐక్యవేదిక స్పష్టం చేసింది. గురువారం నంద్యాల పట్టణంలోని మద్దిసుదర్శన్ నగర్‌లో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు విస్తృతంగా పర్యటించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రాముఖ్యతను, స్థానిక మార్కెట్ యార్డు భూముల పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ ప్రజా మద్దతును కూడగట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ కార్డుల ద్వారా ప్రజల నుండి సంతకాల సేకరణ (ప్రజాభిప్రాయ సేకరణ) చేపట్టారు.

**ప్రజాభిప్రాయ పోస్టల్ కార్డులోని ప్రధాన అంశాలు:**

**మార్కెట్ యార్డు భూముల కేటాయింపుపై నిరసన:** రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే నూనెపల్లె మార్కెట్ యార్డుకు చెందిన 2 ఎకరాల విలువైన భూమిని ఒక రాజకీయ పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాల లీజుకు కేటాయించడం సరైనదేనా? అని ప్రజలను ప్రశ్నించగా, దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది.

**అర్ ఏ అర్ ఎస్ ప్రాగణంలో తాత్కాలిక కలెక్టరేట్ కొనసాగింపుపై ఆగ్రహం:**

వ్యవసాయ పరిశోధనలు, రైతులకు ప్రత్యక్ష సేవలు అందించే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆవరణలో తాత్కాలిక కలెక్టరేట్‌ను ఇంకా కొనసాగించడం ఎంతవరకు సబబు? అని ప్రజల అభిప్రాయాలను కోరారు.

**రైతాంగ హక్కుల కోసం పోరాటం ముమ్మరం:** మద్దిసుదర్శన్ నగర్ పరిధిలోని స్థానికులు, రైతులు ఈ సంతకాల సేకరణకు పెద్ద ఎత్తున స్పందించి తమ మద్దతు తెలిపారు. భూముల కేటాయింపులు, పరిశోధనా స్థానాల ఆక్రమణలపై ఆందోళన వ్యక్తం చేస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపునకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రైతుల ప్రయోజనాలను కాలరాస్తే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ఐక్యవేదిక నాయకులు, ప్రముఖ న్యాయవాది శంకరయ్య,జానయ్య చౌడప్ప, ప్రొఫెసర్ కైప శివరామిరెడ్డి, యర్రం శంకర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, క్రిష్టియన్ జేఏసీ నాయకులు మోహన్ బాబు, రవికుమార్, ఏసురాజు, ప్రకాష్, ప్రశాంత్,యోబు, పీటర్, జాషువా, సురేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆదోని పట్టణంలోని తిరుమల నగర్‌లో నిన్న రాత్రి గణేష్ మండపం వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మండప కమిటీ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ వైరింగ్, షార్ట్ సర్క్యూట్ నివారణ, అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, విద్యుత్ వినియోగంలో అప్రమత్తత వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు వివరించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మండపాల వద్ద నిర్వాహకులు, కమిటీ సభ్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గుడిసె ఆది కృష్ణమ్మ సూచించారు.



నంది పత్రిక
శుక్రవారం 18 - 09 -2026

## అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా 'ఉదాన్ 2026' ఓరియంటేషన్ కార్యక్రమం




**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలులోని అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థినుల కోసం 'ఉదాన్ 2026' ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థినులకు కళాశాల విద్యా విధానం, పరీక్షల ప్రక్రియ, నియమ నిబంధనలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్వీస్‌నౌ, హైదరాబాద్ హెచ్ ఆర్ లీడర్ గోకులకన్నన్ నరసింహన్, పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, హైదరాబాద్ టీ ఏ లీడర్ జి. వినయ్ శ్రీకాంత్, టీ సి యస్ , హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ , బి. సాయి లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గోకులకన్నన్ నరసింహన్ మాట్లాడుతూ, అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి దశ కౌన్సెలింగ్‌లోనే 100 శాతం అడ్మిషన్లు పూర్తికావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో కళాశాలపై పెరుగుతున్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు యాజమాన్యం, అధ్యాపకులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. జి. వినయ్ శ్రీకాంత్ గత విద్యా సంవత్సరంలో కళాశాల సాధించిన రికార్డు స్థాయి 1,338 ప్లేస్‌మెంట్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ బృందం చేస్తున్న కృషి, అంకితభావాన్ని ఆయన అభినందించారు. విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో కళాశాల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని అన్నారు.బి. సాయి లక్ష్మి విద్యార్థినుల సర్వతోముఖ అభివృద్ధికి కళాశాల చేపడుతున్న కార్యక్రమాలనుప్రశంసించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అరేనాను ఆమె ప్రత్యేకంగాఅభినందించారు.నూతన విద్యార్థినులు కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా, సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని అతిథులు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నవీన్ విద్యార్థినులకు పరీక్షల నిర్వహణ విధానం, అంతర్గత మూల్యాంకనం, హాజరు, అకడమిక్ ప్రక్రియలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ కళాశాలలో పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణ, సమయపాలన, విద్యార్థుల బాధ్యతలను వివరించారు. నూతన విద్యార్థినులకు ఉత్సాహభరితమైన ప్రారంభాన్ని అందించిన ఉదాన్ 2026 ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కర్నూలు బి.క్యాంపులో మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కర్నూలు నగరం బి.క్యాంప్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత ఆయుర్వేద మందుల శిబిరాన్ని నిర్వహించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ఆయుర్వేద వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ,బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ హాజరై శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం వైద్యులు,సిబ్బందితో మాట్లాడి ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆయుష్ వంటి సంప్రదాయ వైద్య విధానాలకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు మరియు మందులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు జి .యస్ .నాగరాజు యాదవ్ ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవ్ రామ్ చౌదరి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆవుల రమేష్ ,నాయకులు, కార్యకర్తలు, ఆయుష్ శాఖ వైద్యులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్‌ను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని పేర్కొన్నారు.కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ భగవాన్ జీవితం ద్వారా నేర్చుకోవచ్చన్నారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ తమ నైపుణ్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న శిల్పులు, చేతివృత్తుల కళాకారులకు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గొప్ప ప్రేరణగా నిలుస్తారన్నారు. వివిధ వృత్తుల్లో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ విశ్వకర్మ భగవాన్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు జావేద్, నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ గణేష్ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన అధికారులు



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 17**పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో నిమజ్జన ఘాట్‌ను డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్ వద్ద భద్రత, పారిశుధ్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై. హనుమంత రెడ్డితో పాటు సంబంధిత అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో ఘనంగా నరేంద్రమోడీ జన్మదినోత్సవం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ సూచనలతో జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామక్రిష్ణ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవ సందర్భంగా గుజరాత్ ముఖ్యమంత్రి గా 13.సంవత్సరాలు భారత ప్రధానిగా 12.సంవత్సరాల మొత్తం ప్రజాసేవలో 25 ఏళ్ల చారిత్రాత్మక ప్రస్థానానికి గుర్తుగా భారత దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరుతో... సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరిగే ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా కర్నూలు నగరంలో ధర్నా చౌక్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనది ఈశిబిరంలో బిజెపి నాయకులు యువ మోర్చా నాయకులు రక్తదానం చేసి పాలుపంచుకున్నరు, ముఖ్య అతిథిగా టి జి వెంకటేష్ పాల్గొన్నారు ఈకార్యక్రమంలో వేల్పుల గోపాల్ సునీల్ రెడ్డి రామస్వామి మురళికృష్ణ మద్దిలేటి కాశివిశ్వనాధ్ నాగేశ్వరరావు సూర్యప్రకాష్ మధన్ మోహన్ కేశవ్ సూర్యప్రకాష్ భరత్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలేరు నగరి కాలువలో ముగ్గురు గల్లంతు

**లభ్యమైన బాలుడి మృతదేహం**

**యువకుల మృద్దేహాల కోసం గాలిస్తున్న రెస్క్యూటీమ్**

**సంఘటన స్థలాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి**



**అవుకు సెప్టెంబర్ 17నందిపత్రిక** అవుకు మండలం రామాపురం గ్రామ సమీపంలోని గాలేరు నగరి కాలవలో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంత్ కాగా ఆరేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. బేతంచర్లకు చెందిన వీరు రామాపురం గ్రామంలోని నాపరాయి గనులలో పనిచేస్తూ అక్కడే జీవిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బుధవారం రోజు సరదాగా జీనిఎస్ఎస్ కాలువను చూసేందుకు బావ బావమరిది కుమారుడితో కలిసి కాలువ దగ్గరికి వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు కుమారుడు కాల్వ నీటిలో పడిపోయాడు కుమారుని కాపాడుకునే ప్రయత్నంలో తండ్రి నీటిలోకి దూకగా అతని బావమరిది కూడా నీటిలోకి దూకాడు దీంతో ఈత రాకపోవడంతో వారు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సిఐ మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

**ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. గజ ఈతగాళ్లు, రెష్ క్యూ టీమ్ ల ద్వారా గాలింపు చర్యలు ముమ్మరం చేసేలా అధికారులను ఆదేశించారు.జిల్లా అధికారులందరినీ గాలింపు చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు .అదే సమయం లో ప్రభుత్వపరంగా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ భరోసా కల్పించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలతో గల్లంతైన యువకుల ఆచూకీ కోసం అధికారులు అన్ని విధాలా చర్యలు చేపట్టారు. గల్లంతైన వారిలో ఒక బాలుడి మృతదేహం లభ్యం కాగా, మిగిలిన ఇద్దరి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.

## వి ఆర్ ఏ వేతనాలు పెంచాలని ఆర్డీవోకు మేమో రాండం

**రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి టి భూపాల్ అధ్యక్షతన**

**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం ఎం ఆర్ ఓ ఆఫీస్ ఎదురుగా ఆత్మకూరు మండలం వీఆర్ఏ లు నేడు పెరుగుతున్న నిత్యవసర వస్తువులకు అనుగుణంగా తమ జీవితాలు పెంచాలని వీఆర్ఏలను ప్రభుత్వము వెట్టి చాకిరి చేయిస్తుందని గ్రామంలోని ప్రతి సమస్యను వీఆర్ఏల మీద వేస్తుందని తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు వీఆర్ఏల మండల అధ్యక్షులు ఎస్ వలీ టి లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలోనే వీఆర్ఏ ల అందరికీ వెంటనే పెస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలి విధి నిర్వహణ లో మరణించిన వీఆర్ఏ కుటుంబంలో వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కి మెమరాణం సమర్పించారు ఈ నిరసన కార్యక్రమంలో వీఆర్ఏలు మధుసూదన్ రావు కే శ్రీనివాసులు జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు




## వాహనదారుల భద్రతే లక్ష్యం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో వాహనదారులు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రధాన రహదారులు, కూడళ్లలో రోడ్ మార్కింగ్స్, సెంటర్ లైన్స్, ఎడ్జ్ లైన్స్, లేన్ లైన్స్, జీబ్రా క్రాసింగ్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం గాంధీ నగర్ సమీపంలోని శోభన్ బాబు కూడలి వద్ద జరుగుతున్న రోడ్ మార్కింగ్స్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వాహనదారులు, పాదచారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం కల్పించేందుకు రోడ్ మార్కింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.50 లక్షలతో 14 కూడళ్లు, ప్రధాన రహదారులపై అవసరమైన రోడ్ మార్కింగ్ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనంతరం వినాయక ఘాట్ పరిశీలించారు. సెట్కూరు కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి, నిర్వాహకులకు పరిశుభ్రత, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా సూచనలు చేశారు.

## క్రీడా దుస్తులు పంపిణీ




**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు. హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన భూమ శివప్రసాద్ రెడ్డి వారి తండ్రి రామిరెడ్డి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. సుమారు రూ. 20 వేలు ఖరీదు గల కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడా దుస్తులను విరాళంగా అందజేశారు. విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు' అన్నారు. ఇలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయుతగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తలసీశ్వరరెడ్డి, వెంటటేశ్వర్లు, రాంప్రసాద్, ఈశ్వరుడు, ఎస్ ఎన్ కాద్రి, గురుస్వామి, వ్యాయామ ఉపాధ్యాయుడు శివ శంకర్ విద్యార్థులు ఉన్నారు.

## విశ్వకర్మ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహణ

**పంచవృత్తుల అభ్యున్నతికి కృషి చేస్తాం**

**సకల సృష్టికి మూలపురుషుడు దేవశిల్పి విశ్వకర్మ భగవానుడు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** దేవశిల్పి విరాట్ విశ్వకర్మ భగవాన్ రాష్ట్ర స్థాయి జయంతి మహోత్సవ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వకర్మ భగవానునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ సకల సృష్టికి మూలపురుషుడు, దేవతల దైవిక వాస్తుశిల్పి, సృష్టికర్త దేవశిల్పి విశ్వకర్మ భగవానుడని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడిని పరబ్రహ్మ స్వరూపంగా, సృష్టికర్తగా భావిస్తూ తరతరాలుగా ఆరాధిస్తున్నామని తెలిపారు. వివిధ యుగాలలో దేవతల కోసం విశ్వకర్మ భగవానుడు ఎన్నో అద్భుతమైన నగరాలు, భవనాలను నిర్మించారని, దేవతలకు అవసరమైన ఆయుధాలు, విమానాలు, రథాలు తదితరాలను రూపొందించారని ఆమె వివరించారు. కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు వంటి పంచవృత్తుల వారు విశ్వకర్మ భగవానుడిని తమ ఆరాధ్య దైవంగా పూజిస్తారని తెలిపారు. తమ చేతివృత్తుల నైపుణ్యానికి, సృజనాత్మకతకు విశ్వకర్మ భగవానుడు ప్రతీకగా నిలుస్తారని అన్నారు. ఆధునిక కాలంలో ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, సాంకేతిక నిపుణులు సైతం విశ్వకర్మ భగవానుడిని స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు గారు మరియు బీసీ వెల్ఫేర్ సంబంధించిన ఐఏఎస్ అధికారులు సిబ్బంది విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ గారు కార్పొరేషన్ డైరెక్టర్లు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలు చేతివృత్తులకు సంబంధించిన విశ్వకర్మలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...



# జర్నలిస్టుల పై దౌర్జన్యాలు, అక్రమ కేసులు అరికట్టాలి





**- పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలి**

**- ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి**

**- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా, డీఆర్ఓ కు వినతి**

**కర్నూలు, సెప్టెంబర్ 17. నంది పత్రిక:** జర్నలిస్టుల పై రోజు రోజు కు దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి అరికట్టాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు సుధన్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి కోరారు. పత్తికొండ విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు ను దుర్భాషలాడిన జయన్న పై చర్యలు తీసుకోవాలని, ఐ న్యూస్ రిపోర్టర్స్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, లెనిన్ బాబు, నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, డీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బీ రంగస్వామి, ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వారం రోజుల క్రితం పత్తికొండ మండలం పందికోన గ్రామంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడమే కాకుండా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారన్నారు. పోలీసులు ఇరు వర్గాలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు వార్తా కవరేజ్ కోసం పత్తికొండ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు స్టేషన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో అక్కడ ఉన్న అర్బన్ సీఐ జయన్న ఆయనను బయటకు వెళ్లాలని సూచించారని, తాను జర్నలిస్టునని నాగరాజు చెప్పినప్పటికీ వినకుండా నానా దుర్భాషలాడడమే కాకుండా మెడపట్టి నెట్టివేయడం బాధాకరం అన్నారు. వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన జర్నలిస్టుతో ఒక పోలీస్ అధికారి ఈ విధంగా ప్రవర్తించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల మంత్రి ఫరూక్ కుమారుల మీద వార్తలు ఇచ్చిన ఐ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ బసవరాజు, రిపోర్టర్స్ సురేష్, నాగ చంద్రుడు పై కేసులు బనాయించి రిమాండ్ కు పంపడం జరిగింది. వాస్తవానికి వార్తల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఖండన ఇచ్చుకోవచ్చు. లేదా పరువుకు నష్టం కలిగింది అని భావిస్తే పరువు నష్టం దావా కూడా వేయవచ్చు. కానీ అవేవీ పాటించకుండా అధికారం ఉపయోగించి రిపోర్టర్స్ పై కేసులు పెట్టి రిమాండ్ కు పంపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, పత్రికా స్వేచ్ఛ కు విఘాతం కలిగే అంశం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. అనంతరం డీఆర్ఓ వెంకట నారాయణమ్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టు లు సత్యనారాయణ గుప్తా, ఆర్టీవీ హుస్సేన్, ఖలీల్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ నాగేశ్వర రావు, మల్లికార్జున, శ్రీనాథ్ రెడ్డి, ఇస్మాయిల్, సుధాకర్, హుస్సేన్, రఘు, శేఖర్, గంగాధర్, రమేష్ రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ కళాశాలలో ఇన్నోవేట్ కమ్యూనికేట్ పై అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 17. (నంది పత్రిక ):** నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్ సహకారంతో "ఇన్నోవేట్ & కమ్యూనికేట్: పవరింగ్ ఐడియాస్ త్రూ ఇంగ్లీష్" అనే పేరుతో ఒక ప్రత్యేక అవగాహన మరియు సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆంగ్ల భావప్రసారం, ప్రపంచ స్థాయి ప్రావీణ్యం, ఉపాధి మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్, స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగాధిపతి బార్టోజ్ ప్రోకోప్ మరియు న్యూఢిల్లీకి చెందిన ప్రోగ్రామ్ స్ట్రాటజిస్ట్ హేమ కుమార్ గోవిందరాజ్ వనరుల వ్యక్తులుగా పాల్గొన్నారు. వారు ఆంగ్ల ప్రావీణ్యత మదింపు, వృత్తిపరమైన వాతావరణంలో భావప్రసార నైపుణ్యాల ప్రాముఖ్యత మరియు ఇంగ్లీష్‌స్కోర్ ద్వారా లభించే అవకాశాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం, ఈ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రపంచ మరియు పోటీ వాతావరణంలో విద్యార్థులు విజయం సాధించడానికి సాంకేతిక సామర్థ్యంతో పాటు బలమైన భావప్రసార నైపుణ్యాలు కూడా అవసరమని నొక్కి చెప్పారు. ఆయన ఈ చొరవను అభినందించి, విద్యార్థుల ప్రయోజనం కోసం ఈ సహకారాన్ని విస్తరించడానికి తన మద్దతును తెలిపారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్, లావణ్య పరుచూరి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థుల అభివృద్ధిలో భాషా ప్రావీణ్యం, నూతన ఆవిష్కరణలు మరియు ఉపాధి అవకాశాలను ఏకీకృతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సహకారం ద్వారా విద్యార్థులకు ఆంగ్ల సంభాషణలో ప్రపంచ ప్రమాణాలపై మరింత అవగాహన లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్‌తో భాగస్వామ్యాన్ని నెలకొల్పినందుకు ఆంగ్ల విభాగానికి యాజమాన్యం అభినందనలు తెలిపింది. విద్యార్థులపై దృష్టి సారించిన కార్యక్రమాలు, మూల్యాంకనాలు, శిక్షణ మరియు ఇతర విద్యా సంబంధిత కార్యక్రమాల ద్వారా సహకారానికి మరింత అవకాశం కల్పించడంలో తమ ఆసక్తిని వ్యక్తం చేసింది. ఆంగ్ల విభాగం హెచ్ఓడి, ఎ. జి. వెంకటేశ్వర్లు, ఆంగ్ల విభాగ అధ్యాపక బృందంతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సమన్వయం చేసి, మద్దతు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు నిపుణులతో సంభాషించడానికి మరియు విద్యా, వృత్తి జీవితంలో సమర్థవంతమైన ఆంగ్ల సంభాషణ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పించింది. బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్ ప్రతినిధులు, యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని, మద్దతు ఇచ్చినందుకు అభినందనలతో ఈ కార్యక్రమం ముగిసింది.

# కరువు మండలాల పర్యటనను జయప్రదం చేయండి

**రెండు రోజుల కరువు పర్యటన షెడ్యూల్ విడుదల**



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 17. (నంది పత్రిక ):** సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో నిర్వహించనున్న రెండు రోజుల కరువు మండలాల పర్యటనను రైతులు, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ముగిసినందున వెంటనే నంద్యాల జిల్లాలోని కరువు మండలాలను అధికారికంగా ప్రకటించి, దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా పరిగణించి, నంద్యాల జిల్లాకు ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే తన ప్రతినిధి బృందాన్ని జిల్లాకు పంపి కరువు తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులు, కౌలు రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలన్నారు. అదేవిధంగా వర్షాభావం కారణంగా పంటలు సాగు చేయలేకపోయిన రైతులకు జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరగనున్న రెండు రోజుల క్షేత్రస్థాయి పర్యటన షెడ్యూల్‌ను వారు విడుదల చేశారు.

**మొదటి రోజు పర్యటన షెడ్యూల్:** మొదటి రోజు పర్యటన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో సాగుతుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి, రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్న, జిల్లా సమితి సభ్యులు ప్రతాప్, మండల కార్యదర్శులు శ్రీనివాసులు, మజీద్ భాషా, వెంకట శివుడు పాల్గొంటారు.

ఉదయం 10:00 గంటలకు: గడివేముల
ఉదయం 11:00 గంటలకు: మిడుతూరు
మధ్యాహ్నం 12:00 గంటలకు: నందికొట్కూరు
మధ్యాహ్నం 01:00 గంటకు: పగిద్యాల
మధ్యాహ్నం 03:00 గంటలకు: జూపాడు బంగ్లా
సాయంత్రం 04:00 గంటలకు: పాములపాడు
సాయంత్రం 06:00 గంటలకు: కొత్తపల్లి
సాయంత్రం 07:00 గంటలకు: వెలుగోడు
(ఆ రోజు రాత్రి నంద్యాలలో బస ఉంటుంది.)

రెండవ రోజు పర్యటన షెడ్యూల్:

రెండవ రోజు పర్యటన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో కొనసాగుతుంది. ఇందులో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, భాస్కర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. రాధాకృష్ణ, ఎస్. బాబా ఫకృద్దీన్,. సంజీవులు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్న, మండల కార్యదర్శులు సూర్యనారాయణ, నాగ ఆంజనేయులు, అబ్రహం, శివయ్య, సామేలు, జిలాని భాష, నరసింహులు పాల్గొంటారు.

ఉదయం 08:00 గంటలకు: మహానంది
ఉదయం 09:00 గంటలకు: గోస్పాడు
ఉదయం 09:30 గంటలకు: సిరివెళ్ల
ఉదయం 10:30 గంటలకు: రుద్రవరం
ఉదయం 11:00 గంటలకు: ఆళ్లగడ్డ
మధ్యాహ్నం 12:00 గంటలకు: దొర్నిపాడు
మధ్యాహ్నం 01:00 గంటకు: ఉయ్యాలవాడ
మధ్యాహ్నం 02:00 గంటలకు: సంజామల
మధ్యాహ్నం 03:00 గంటలకు: కొలిమిగుండ్ల
సాయంత్రం 04:00 గంటలకు: అవుకు
సాయంత్రం 05:00 గంటలకు: బనగానపల్లె

**ముగింపు:** కరువు కోరల్లో చిక్కుకుని ఆవేదన చెందుతున్న జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకు సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ఈ కరువు మండలాల పర్యటనను

జిల్లాలోని ప్రతి ఒక్క రైతు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటంలో కలిసిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి

**కర్నూల్ ఎంపీ బస్తి పార్టీ నాగరాజు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పరిషత్ భవనంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఇరిగేషన్ తదితర అంశాల పై నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నార ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ఏ ఒక్క మండలం కూడా మినహాయించకుండా జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా గుర్తించేలా తీర్మానం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేనందున విబి జి రామ్ జీ పథకం పని దినాలు పెంచి, గ్రామీణ కూలీలకు విస్తృతంగా ఉపాధి కల్పించాలని కోరారు.. అదేవిధంగా కరువు పరిస్థితుల్లో పశుసంపద అభివృద్ధి, లైవ్‌స్టాక్ రంగంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రైతులు, గ్రామీణ కుటుంబాలకు పశుపోషణ ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా ఉపయోగపడేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను లక్ష్యాల మేరకు అమలు చేయాలన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయని, ఫలితంగా పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పశ్చిమ ప్రాంతంలోని గ్రామాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హంద్రీనీవా సుజల స్రవంత నీటిని అందుబాటులో ఉన్న చెరువులు, రిజర్వాయర్లలోకి మళ్లించి నీటిని నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు...చిన్న, పెద్ద చెరువుల్లో నీటిని నిల్వ చేయడం ద్వారా ఆయా గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు భూగర్భ జలమట్టాలను పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కర్నూలు జిల్లాలోని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని ఎంపీ నాగరాజు గారు కోరారు...ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా , ఆదోని ఎం.ఎల్.ఏ పార్థసారథి , కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పిటీసీలు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు..

# సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.

**జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు**

విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారిమల్లికార్జునుడు ప్రజ్వలన చేసి, విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పకారులు, చేతివృత్తిదారులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విరాట్ విశ్వకర్మను సృష్టి, నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా భావిస్తారని, భారతీయ సంస్కృతిలో శిల్పకళ, చేతివృత్తులు, నిర్మాణ రంగానికి విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. తమ నైపుణ్యంతో సమాజ అభివృద్ధికి, ఆర్థిక పురోగతికి విశ్వకర్మ వృత్తిదారులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షించడంతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిదారులు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర బాబు, బిసి కార్పోరేషన్ ఈడి శ్రీమతి శివకుమారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్ బాష, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వి. శశి భూషణ్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాల కృష్ణ యాదవ్, బిసి జాతీయ మహా సభ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, విశ్వ బ్రాహ్మణ కుల సంఘ అధ్యక్షులు నరసింహాచారి, మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# డప్పు కళాకారుల... పెన్షన్ కు... మాలలు కూడా దరఖాస్తు చేసుకోవాలి

**మాల మహానాడు... ఆత్మకూరు తాలూకా కమిటీ**



**నంది పత్రిక ఆత్మకూరు..** డప్పు కళాకారుల పెన్షన్ క్రింద మాలలు కూడా దరఖాస్తు చేసుకోవాలని మాల మహానాడు తాలుకా కమిటీ నాయకులు మురారి మల్లయ్య పీ చెన్నకేశవులు ప్రాతకోట రమేష్ లు తెలిపారు గురువారం నాడు అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ కు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించడం జరిగిందని అందులో భాగంగానే డప్పు కళాకారుల కింద పెన్షన్ కు సంబంధించి కులంతో ఎలాంటి సంబంధం లేదని అర్హులైన మాల కళాకారులు కూడా డప్పు పెన్షన్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని ఆత్మకూరు మాల మహానాడు కమిటీ కోరడమైనది ఏపీ ప్రభుత్వం కళాకారులకు ఇచ్చే పెన్షన్ స్కీము కేవలం ఒకే కులం వారికి ఇస్తుందని అపోహను వీడి 50 సంవత్సరాలు పైబడిన అర్హులైన ప్రతి ఒక్క మాల సోదరులు డప్పు కళాకారుల పెన్షన్ కింద సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు పెన్షన్కు అప్లై చేసుకుని ముందు తమ సంబంధిత ఆధార అప్డేట్ రేషన్ కార్డు ఓటర్ కార్డు కరెంట్ బిల్లు ఫోటో ఒకటి క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికేట్ దరఖాస్తు ఫారానికి జత పరచ వలెనని కోరడమైనది

# క్రిస్టిపాడులో మోస్తరు వర్షం. చిగురించిన రైతుల ఆశలు



**కోవెలకుంట్ల సెప్టెంబర్ 17నందిపత్రిక** దొర్నిపాడు మండలం క్రిస్టిపాడు గ్రామంలో మధ్యాహం 3 గంటల సమయంలో అర గంట పాటు ఓ మోస్తరు వర్షం కురిసింది దింతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతులు ప్రతి యేటా అక్టోబర్ మాసంలో శనగ పైరును సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది వర్షాలు లేక ఇంతవరకు రైతులు భూమిలో ఎరువులు వేయలేదు. ఈ పరిస్థితుల్లో గురువారం కురిసిన ఓ మోస్తరు వర్షం రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపింది. ఈ వర్షానికి రైతులు భూమిలో ఎరువులు వేసే వర్షము పడిందని రైతులు పేర్కొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు

**కొత్తపల్లి – నంది పత్రిక :** బుధవారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో చందవారి పెద్ద మద్దిలేటి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కొత్తపల్లి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ రామ్ నాయక్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెలితే ఎర్రమఠం గ్రామానికి చెందిన చందవారి పెద్ద మద్దిలేటి బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వినాయక మండపంవద్ద లడ్డు వేలంపాటను ప్రారంబించారు. అందులో మద్దిలేటి పాల్గొని లడ్డును రూ.38వేలకు పాట పాడాడని తెలిపారు. అయితే తన భార్యకు చెప్పి' డబ్బులు తెస్తానని ఇంటికి పోయాడు. భార్య అంజనమ్మకు విషయాన్ని చెప్పాడు. భార్య ఇప్పుడే ఉన్న ఆర్థిక ఇబ్బందులు చాలవని. ఏ లడ్డు మనకు వద్దని చెప్పి వస్తానని చెప్పింది. అలా చెప్పి మద్దిలేటిని ఇంట్లో ఉండూ అని వాకిలి వేసి విషయాన్ని వినాయక మండపం వద్ద ఉన్న గ్రామ పెద్దలకు చెప్పి ఇంటి కి తిరిగి వచ్చింది. అప్పటికే మద్దిలేటి ఇంట్లో ఫ్యాన్కు ఉరివేసుకొని చనిపోయనట్లు వెల్లడించారు. ఈ విషయమై మృతుడి తమ్ముడు చిన్న మద్దిలేటి పిర్యాదు మేరకు కేసు నమోధు చేసుకొని విచారిస్తున్నట్లు ఏఎస్ఐ వెల్లడించారు.



# భారీ పోలీసు బందోబస్తు మధ్య వెలుగోడు లో వినాయక నిమజ్జనం







## పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ

**వెలుగోడు సెప్టెంబర్ 17 నంది పత్రిక:** వెలుగోడు లో భారీ పోలీసు బందోబస్తు మధ్య గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 మంది పోలీసులు, ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 5 మంది ఎస్ఐలు వెలుగోడు లో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ గురువారం ఉదయమే వెలుగోడు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఉదయం నుండి పోలీసులతో సమీక్ష నిర్వహించారు. వినాయక విగ్రహాలు ప్రతిష్టించిన చోట పోలీసులు నిత్యం నిఘా వేసి ఆ ప్రాంతాలలో తిష్ట వేసి పరిస్థితిని సమీక్షించారు. మూడు రోజుల క్రితమే నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, వెలుగోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. నిమజ్జన ఘాట్లను , విగ్రహాల ఊరేగింపు మార్గాలను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యలపై పోలీసు యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. ఘాట్ ల వద్ద బందోబస్తు వాహనాల పార్కింగ్ ప్రతి నిర్వహణ తదితర అంశాలను స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ఘాట్ల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా వేయాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, నిమజ్జన కార్యక్రమాలపై కంట్రోల్ రూమ్ ద్వారా అనుక్షణం నిఘా ఉంచాలని ఎస్పి సూచించారు. పోలీసులు సూచించిన మేరకు నిబంధనలను పాటించి వినాయక నిమజ్జనం కార్యక్రమాలను ప్రజాశాంతికి కలగకుండా శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ సూచనలు ఆదేశాల మేరకు ఆత్మకూర్ డిఎస్పి రామాంజి నాయక్ వెలుగోడు లో నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక నిఘా ఉంచారు. విగ్రహాలు నెలకొల్పిన ప్రతిచోట డీఎస్పీ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వెలుగోడు లో మొత్తం 43 వినాయక విగ్రహాలను నెలకొల్పారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతం నుండి గండిపేట నుండి నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. గండిపేట సిపి నగర్ ద్వారకా నగర్ ప్రాంతాల విగ్రహాలు సాయంత్రం నాలుగు గంటలకు పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నాయి. జమ్మి నగర్, చెరువు పేట గుర్రంపేట,చాకలిపేట, రాజా వీధి, కాపు పేట తదితర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు కూడా ఆ సమయంలో అక్కడికి డప్పుల సందళ్ల మధ్య చేరుకున్నాయి. నిమజ్జన కార్యక్రమంలో డిజె లకు ఎలాంటి అనుమతులు లేవన్న పోలీసుల హెచ్చరికలతో నిర్వాహకులు డీజేల ఏర్పాటుకు స్వస్తి చెప్పారు.

నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులు నిర్వహించిన కోలాటం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆత్మకూరు ఆర్డిఓ వెంకట శివ వెలుగోడుకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

**వెలుగోడు లో జిల్లా ఎస్పీ** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గురువారం సాయంత్రం 6 గంటలకు వెలుగోడు కు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. వినాయక విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి గాలేరు వాగు మీదుగా రిజర్వాయర్ వద్దనున్న మద్రాస్ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు సంయమనం పాటించి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు శ్రమించాల్సి వచ్చింది.

## మోదీ జన్మదినం సందర్భంగా ఘనంగా 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం మరియు ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా తొలిరోజైన గురువారం 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు దీపాలు వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పి. నాగరాజు యాదవ్ మాట్లాడుతూ, గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటివరకు, వరుసగా మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా దేశాన్ని నడిపిస్తూ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు. పాలకుడిగా, దృఢ సంకల్పంతో పనిచేసే సంస్కర్తగా నరేంద్ర మోదీ చూపిన నాయకత్వ పాఠవాలు భారతదేశాన్ని అంతర్జాతీయ వేదికపై శక్తివంతమైన దేశంగా నిలబెట్టేందుకు దోహదపడ్డాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమన్వయంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన నిధులు, ప్రాజెక్టులు, సహకారాన్ని పూర్తి స్థాయిలో అందిస్తే రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర, ఎస్. అబ్బాస్, సోమిశెట్టి నవీన్, ఎల్.వి. ప్రసాద్, రవి చౌదరి, సత్రం రామకృష్ణుడు, పేరపోగు రాజు, నాగార్జున చౌదరి, పేరపోగు మారెన్న తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి, ఐఏఎస్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** స్వచ్ఛత హీ సేవలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి ఐఏఎస్ పిలుపునిచ్చారు. గురువారం ఆమె క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి స్వచ్ఛత హీ సేవ2026 కార్యక్రమాన్ని దీపాలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత హీ సేవ2026 కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛత ఉద్యమాన్ని ప్రారంభించామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పౌరులు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, ఒక దీపాన్ని వెలిగించి స్వచ్ఛమైన జీవన విధానాన్ని పాటిస్తామని సంకల్పం చేయాలని సూచించారు. ఇంటిని శుభ్రంగా ఉంచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను బాధ్యతగా నిర్వహించడం, స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా స్వచ్ఛతను ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంగా మార్చుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు మరింత విజయవంతం అవుతాయని, ప్రతి ఇంటి నుంచి ప్రారంభమయ్యే స్వచ్ఛత సంకల్పం పరిశుభ్రమైన నగరం, పరిశుభ్రమైన రాష్ట్రం, పరిశుభ్రమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవో సందీప్, ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు, తదితరులు పాల్గొన్నారు.



## అహోబిలం చెంచుగూడెంలో ఉచిత వైద్య శిబిరం.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 17 (నంది పత్రిక):** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం చెంచుగూడెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి సబ్ డి ఎఫ్ ఓ బి, శ్రీనివాసుల రెడ్డి , రేంజి ఆఫీసర్ ముర్తుజావలి వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను అహోబిలం గ్రామం చెంచుగూడెం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలోఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలి మాట్లాడుతూ అహోబిలం గ్రామంలోనీ గిరిజన చెంచుల ఆరోగ్యం మరియు వారి శ్రేయస్సును పెంపొందించటం కోసం వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగిందనీ తెలిపారు. ఈ అవకాశాన్నీ చెంచు గూడెం ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. హైదరాబాదు నుండి వచ్చిన అపెక్స్ హెల్త్ కేర్ డాక్టర్స్ జక్కుల సాయి కుమార్ బృందం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు మెడిసిన్స్ అందించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మాబూఖాన్ , జి శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ ఆఫీసర్లు వినాగ హుస్సేనయ్య , ఓ. నరసింహారెడ్డి, బి ఈ నగేష్ , అటవీ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం




**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ధన్వంతరి హాల్‌లో 'ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం' సందర్భంగా నర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థుల కోసం అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ మరియు సైకియాట్రి ప్రొఫెసర్ డా. ఎన్. నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగ నిర్ధారణ భద్రత, మానసిక శ్రేయస్సు మరియు సురక్షితమైన వైద్య ఫలితాల సాధనలో రోగి, కుటుంబం సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించాలి అని పేర్కొన్నారు.కఠినమైన మందుల భద్రత, ప్రతికూల ఔషధ ప్రభావాల నివారణ మరియు తృతీయ వైద్యంలో అంటువ్యాధుల సమగ్ర నిర్వహణ గురించి డిప్యూటీ సూపరింటెండెంట్ మరియు జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా. ఎస్. లక్ష్మి బాయి అవగాహన కల్పించారు. ఇన్ఫెక్షన్ నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, సురక్షిత టీకా మరియు ఇంజెక్షన్ పద్ధతులు, శస్త్రచికిత్స భద్రతా చర్యలపై జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా శ్రీరాములు పలు జాగ్రత్తలు తెలియజేశారు.అనంతరం, రోగులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం మరియు క్లినికల్ నిర్లక్ష్యం లేని సేవలను అందించే తమ నిబద్ధతను చాటుతూ అందరూ 'రోగి భద్రతా ప్రతిజ్ఞ' స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఫ్యాకల్టీ, నర్సింగ్ సూపరింటెండెంట్లు మరియు వివిధ క్లినికల్ విభాగాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## మోదీ జన్మదినం సందర్భంగా నందిపల్లిలో వైద్య శిబిరం ఉచిత పరీక్షలు నిర్వహణ



**బద్వేల్, సెంబర్ 17( నంది పత్రిక )** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సేవా కల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలం, తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గర్భిణులు, చిన్న పిల్లలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ శారీరక వ్యాయామం చేయడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని తెలిపారు. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని ఆరోగ్య సూచనలు చేశారు.

**ప్రపంచ రోగుల భద్రతా దినోత్సవ ప్రతిజ్ఞ:** అనంతరం 'ప్రపంచ రోగుల భద్రతా దినోత్సవం' పురస్కరించుకుని ఆరోగ్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... రోగుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధితులకు సరైన సమయంలో సరైన వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ ) చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( డి హెచ్ ఈ ఓ ) బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, ఆరోగ్య కార్యకర్త రాములమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, 104 వాహన సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ పై గిరిజనులకు అవగాహన





**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 17** : సేవా సంకలల్ప్ అభియాన్ కార్యక్రమం పై వైద్య బృందం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక కేంద్రం పరిధిలోని నాయిని చెరువు గూడెంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సమీర మాట్లాడుతూ వ్యాధులు ము దరకముందే చికిత్సలు చేయించుకుని వ్యాధులను నియంత్రించుకోవాలని గిరిజనులకు సూచించారు. రక్తపోటు, ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించేందుకు గిరిజనులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి సూచించారు. రక్తపోటు మధుమేహం బాధితులకు కాంప్లికేషన్ స్క్రీనింగ్ ఊబకాయం లకు ప్రత్యేక క్లీనింగ్ నిర్వహించడంతోపాటు క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్సలు పొందవచ్చునని అన్నారు. వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ మానసిక ఆరోగ్య సేవల కోసం టెలి మానస్ 14416 పై కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### - ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**కొత్తపల్లి - నంది పత్రిక:** ప్రజా సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు గురువారం మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమన్నీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా వారి యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాల అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా ప్రజలకు అందిస్తూ పరిపాలన చేశామన్నారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏ గడపకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది అన్నారు తాను ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఈ మండలానికి అనేకసార్లు పర్యటన చేసిన సందర్భముగా వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నానన్నారు. ప్రజల నుంచి అధికంగా తాగునీటి సమస్య గురించి తన దృష్టికి తెలపడం జరిగిందని తాగునీటి సమస్యను లేకుండా ప్రత్యేక కృషి చేస్తున్నాను అన్నారు. అర్హులైన వీర ప్రజలకు సంక్షేమాన్ని పథకాన్ని అందించమన్నాడు ప్రజలకు తాను అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సమస్య వచ్చిన తానున్నానని మరిచిపోవద్దని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలు తాగునీరు, గిరిజనులు గృహాల సమస్యను ఎమ్మెల్యేలను అడుగగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారితో సమస్య లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అక్కడే వైద్యాధికారి హాకీమ్ రసీదు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ ఏపిఎం పుల్లయ్య నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్, టిడిపి నాయకులు శివారెడ్డి, నాగ శేషన్న యాదవ్, గంగన్న, సుబ్బరాయుడు, బుచ్చిరెడ్డి, జడ్డు వెంకటరెడ్డి, స్వామి రెడ్డి, దర్గయ్య, జప్రూల్లా, రామిరెడ్డి, చంద్రారెడ్డి, లింగన్న, సుధాకర్, రహీం ఖాన్, భూషన్న, గోపాల్ మండలంలోని పలు శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి చెరువుకు కుంటకు నీరు చేర్చడమే లక్ష్యం. టిజిపి చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి. ఈ ఈ మురళీకృష్ణ.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 17 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని ఉన్నటువంటి ప్రతి చెరువుకు ప్రతి కుంటకు నీరు చేర్చడమే లక్ష్యం అని టిజిపి చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఆళ్లగడ్డ తెలుగు గంగ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ మురళీకృష్ణ అన్నారు. గురువారం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింది భాగాన 15వ తూము నుంచి 22వ తూము వరకు గంగలో పారుతున్న నీటి మట్టాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రుద్రవరం మండల పరిధిలోని ప్రతి చెరువుకు, ప్రతి కుంటకు నీరు నింపి అటు మూగజీవాలకు ఇటు రైతులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని వారు తెలిపారు. అలాగే తెలుగు గంగ కాలువ వెంట తిరుగుతూ త్రాగునీరు ఎక్కడ వృధా కాకుండా చూసామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సహకరించి నీటిని వృధా కాకుండా . వీరి వెంట టిజిపి ఏ ఈ శిరీష, టిజిపి సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# బద్వేలు నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### నీటి వనరుల అనుసంధానంపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి

**బద్వేలు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక:** బద్వేలు నియోజకవర్గంలో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బద్వేలు ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా.. వ్యవసాయ అవసరాలకు నీటి సరఫరాను నియంత్రిస్తూ.. ప్రణాళికలు రూపొందుంచుకోవలన్నారు. కాశినాయన మండలంలోని బొక్కిలేరు వాగు కాలువ ద్వారా నీటిని ఎల్.ఎస్.పి. సగిలేరు ప్రాజెక్టుకు అందించి, అక్కడి నుంచి బద్వేలు, పోరుమామిళ్ల ప్రాంతాల్లోని చెరువులకు నీటిని సరఫరా చేసే అవకాశాలను పరిశీలించి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ నీటి వనరుల అనుసంధానం ద్వారా కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల, బద్వేలు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉంటుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. బొక్కిలేరు కాలువ, ఎల్.ఎస్.పి. సగిలేరు ప్రాజెక్టు, పోరుమామిళ్ల పెద్ద చెరువు, బద్వేలు పెద్ద చెరువులను అనుసంధానించే మార్గాలను అధికారులు పటాల ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరుల సామర్థ్యం, కాలువల పరిస్థితి, నీటిని తరలించే మార్గాలు, అవసరమైన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అలాగే నియోజకవర్గంలోని మండలాల వారీగా తాగునీటి వనరుల పరిస్థితిని సమీక్షించి, నీటి కొరత ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. అవసరమైన చోట బోర్లను గుర్తించి పరిశీలన పూర్తి చేయడంతో పాటు, వాటికి పైప్‌లైన్లను అనుసంధానం చేసే పనులను కూడా ముందుగానే చేపట్టాలని సూచించారు.నీటి సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు ప్రణాళికతో శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న బోర్లు, కాలువలు, పైప్‌లైన్లు, ఇతర నీటి వనరుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, మరమ్మతులు అవసరమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బద్వేలు నియోజకవర్గానికి దీర్ఘకాలికంగా తాగునీటి భద్రత కల్పించేలా అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించి, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జోయల్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ మురళీ పాల్గొన్నారు.




# బద్వేలు మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి వేగం పెంచాలి..!


### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 17: నంది పత్రిక** బద్వేలు మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గురువారం బద్వేలు ఆర్డీఓ కార్యాలయంలో.. బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రస్తుత పరిస్థితిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమీక్షలో అధికారులు వివిధ అంశాలపై కలెక్టర్‌కు వివరాలు అందించారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం రోజుకు 12.60 ఎంఎల్‌డీల తాగునీటి అవసరం ఉండగా, 8.40 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరాలో ఉన్న అంతరాన్ని అధిగమించేందుకు అమృత్ 2.0 కింద 15 ఎంఎల్‌డీల నీటి శుద్ధి కేంద్రం, అదనపు పైపులైన్లు, నాలుగు కొత్త నీటి నిల్వ నిర్మాణాలు చేపట్టనున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. బద్వేలు మున్సిపాలిటీలో రోజుకు 35.1 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తుండగా, ఇంటింటి చెత్త సేకరణ 92 శాతం మేర జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయడం, సేకరించిన చెత్తను సక్రమంగా ప్రాసెసింగ్ చేయడంపై మరింత శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.డ్రైనేజీల పూడికతీత పనులను వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అదనంగా 25 మంది పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగుపరిచి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు, పట్టణ ప్రణాళిక, అభివృద్ధి పనులు, పన్నుల వసూళ్లు తదితర అంశాలను కూడా సమీక్షించారు. ప్రజలకు అందాల్సిన మున్సిపల్ సేవలను సకాలంలో అందించడంతో పాటు, అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ మురళీ, మున్సిపాలిటీకి చెందిన వివిధ విభాగాల అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# నోటీసుదారులు ముందస్తుగా కూడా విచారణకు హాజరు కావొచ్చు.

### ఈ నెల 21 విచారణకు ఆఖరి గడువు
### నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో నోటీసులు అందుకుని ఇంకా విచారణకు హాజరు కాని మరియు హాజరు అవ్వాల్సిన వారు ఈనెల 21 వ తేదీ లోపు ముందస్తుగా కూడా సరైన ఆధారాలతో హాజరు కావాలని 167- తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ ఓటర్లను కోరారు. గురువారం నాటికి 9102 ఓటర్లు ఇంకా విచారణకు హాజరు అవ్వాల్సి ఉందని తెలిపారు. ముందస్తుగానే విచారణకు హాజరై తమ ఓటును పదిలపరుచుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా గురువారం నగరపాలక సంస్థ పరిధిలోని 41, 42, వార్డు సచివాలయాల్లో జరుగుతున్న సర్ విచారణను గురువారం పరిశీలించారు. మీకు ఇచ్చిన మేరకు త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వరకు రాలేని వృద్ధులు, వికలాంగులు, జబ్బు పడ్డ వారు ఉంటే ఆన్లైన్ ద్వారా విచారణ పూర్తి చేయాలని తెలిపారు. విచారణకు వచ్చిన ఓటర్ల వద్ద సేకరిస్తున్న ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు సమర్పించిన ఆధారములను, ఓటరు ఇచ్చినటువంటి రసీదును, సదరు ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారంను, హాజరు పట్టికను, బిఎల్ఓ డిక్లరేషన్, విచారణ నివేదికను అన్నీ కూడా సక్రమంగా ఫైలింగ్ చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా విచారణ పూర్తి చేసి ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎగ్జామినర్ రామచంద్ర రెడ్డి, తుడా ఏఈ మాలతి , సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామి కావాలి.

### కమిషనర్ ఎం. జయకృష్ణ.

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** స్వచ్ఛత హి సేవ - 2026 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఈట్ స్ట్రీట్ వద్ద దుకాణదారులు, ప్రజలతో కలసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17న ఇండియా మొత్తం మీద ప్రారంభించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సంయుక్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగితుందని తెలిపారు. క్లీన్ ఇన్ టార్గెట్ యూనిట్స్ స్వచ్ఛ పాఠశాల, సఫాయి మిత్ర సురక్ష, జాన్ భగీదరి స్వచ్ఛత అనేక రకమైనటువంటి కార్యక్రమాల మీద నెల రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. లైటింగ్ లాంప్ ద వే ఆఫ్ స్వచ్ఛ సంకల్ప అనే కాన్సెప్ట్ తో గురువారం కొవ్వొత్తుల రవి నిర్వహించడం జరిగిందన్నారు. ఈరోజు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ లు రమణ, ప్రసాద్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, సానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిఎం.ఎం. కృష్ణవేణి,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు...



**జూపాడుబంగ్లా,సెప్టెంబరు,17 :(నంది పత్రిక ):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జూపాడు బంగ్లా మండల కేంద్రశీ లో బిజెపి జిల్లా నాయకులు చల్లా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి దేశ ప్రధానమంత్రి శక్తి మేరకు నిధులు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, గిరీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, తర్తూరు దేవస్థానం చైర్మన్ మందడి నారాయణరెడ్డి, 80బన్నూరు సహకార సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, రవి కుమార్ యాదవ్, జంగాల పెద్దన్న, మాజీ గ్రామ సర్పంచ్ సుధాకర్, నల్లబోతుల రాముడు, మందడి దొరబాబు రెడ్డి, సంజీవరెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ గా ఎన్నికైన సుధాకర్ కు ఘనంగా సన్మాణ కార్యక్రమం

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 17** పట్టణంలోని స్థానిక ఇండోర్ స్టేడియం నందు గురువారం నంద్యాల జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీగా ఎన్నికైన డోన్ పాతపేట పాఠశాల పిఈటి సుధాకర్ ను ఉపాధ్యాయులు క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పూలదండలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్రీడాకారులకు అండగా ఉంటామని, క్రీడలు అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాలుగోన్నారు.



# రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 17 (నంది పత్రిక):** ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి నందువల్ల రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రుద్రవరం తాసిల్దారు లేనందువల్ల డి.టి. హుస్సేన్ కి మండల వ్యవసాయ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా కార్యదర్శి టి . రామచంద్రుడుజిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, రుద్రవరం మండల అధ్యక్షుడు టి. గు రెడ్డి, మండల నాయకులు గుర్రం శంకరయ్య, మద్దిలేటి, గంగయ్య రైతులతో కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదయింది, ఖరీఫ్ లో సాగవలసిన విస్తీర్ణం కంటే తక్కువగా సాగు అయినది. రైతులు సాగుచేసిన పంటల్లో మొక్కజొన్న, మినుము లాంటి పంటలు ఏమాత్రం దిగుబడి రాకుండానే ఎండిపోయాయి. బోర్ల కింద సాగు చేసినటువంటి కొద్దిపాటి, వరి మరియు మిరప పంటలు చూడడానికి పచ్చగా ఉన్నదిగుబడి వచ్చే పరిస్థితి కనపడటం లేదు. భూగర్భ జలాలు తగ్గడం వల్ల బోర్ల లో నీళ్లు తగ్గిపోవడం వల్ల పంటలు పండుతాయో లేదో నన్న అనుమానంతో రైతుల ఇబ్బంది పడుతున్నారు. కౌలు రైతులు పెట్టుబడి తో పాటు ముందస్తు కౌలు చెల్లించి తీవ్రంగా నష్టపోయారు. అత్యధికంగా భూమి సాగు కాకపోవడం వల్ల కూలీలకు పని దొరకకుండా పోయినది. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాలని, రైతుల , కౌలు రైతులఅప్పులను రద్దు చేయాలని, రైతులందరికి ఉచిత పంటల బీమా అమలు చేసి పరిహారం చెల్లించాలని, గ్రామాల్లోని కూలీలందరికి ఉపాధి పనులు కల్పించి రైతులను, కూలీలను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత.. 10 రోజుల్లో బలిజ సంఘానికి స్థలం గుర్తింపు!



**బద్వేల్, సెప్టెంబర్ 17 (నంది పత్రిక):** బద్వేల్ మండలంలోని బద్వేల్ రెవెన్యూ గ్రామ పొలం సర్వే నంబర్ 1168లోని ప్రభుత్వ భూమి (చెరువు తొట్టు)లో బలిజ సంఘం, బద్వేల్ వారు సుమారు రెండు సెంట్ల స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.తహాశీల్దార్ ఎ. తిరుమల బాబు తెలిపిన వివరాల మేరకు.. సెప్టెంబర్ 16న తహాశీల్దార్ మరియు సిబ్బంది కలిసి అక్కడ నిర్మించిన అక్రమ గదిని తొలగించారు. సదరు స్థలం ప్రభుత్వ భూమి కావడంతో దానిపై ఎవరికీ ఎటువంటి హక్కులు లేవని అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, బలిజ సంఘం వారి అభ్యర్థన మేరకు బలిజ సంఘ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలని వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ లేఖ ద్వారా సూచించినట్లు తహాశీల్దార్ తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు బలిజ సంఘం, బద్వేల్ వారికి 10 రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ ఎ. తిరుమల బాబు పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం... డాక్టర్ ధారా సుధీర్

### వైయస్సార్ సిపి కి కార్యకర్తలే బలం
### వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటాం..



**జూపాడుబంగ్లా :సెప్టెంబర్ 17: (నంది పత్రిక )** మండల కేంద్రంలోని వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యముగా వైఎస్ఆర్సిపి క్యాడర్ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టించి పని చేసే కార్యకర్తలకు మంచి గుర్తింపు ఇచ్చేలా జగనన్న కృషి చేస్తారన్నారు. ఇప్పటినుంచి ఆయన ఆశయాలకు అనుగుణముగా ప్రతి గ్రామ, మండల,వార్డు స్థాయిలో పోటీ చేసేలా ప్రజల మద్దతు కూడగట్టుకొని నాయకునిగా ఎదగాలన్నారు. పడి వేసినా కెరటంలా కార్యకర్తలు మరో మారు ఎన్నికల కోసం పనిచేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అత్యధిక స్థానాలు పొందుతుందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఐక్యముగా ముందుకు సాగితే విజయం ఖాయమన్నారు. 2011 నుంచి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చేలా ప్రతి ఒక్కరికి డిజిటల్ కార్డులు పార్టీ అందజేస్తుందని అన్నారు. గ్రామస్థాయి అనుబంధ కమిటీల సభ్యులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, రాష్ట్ర ఎసి సెల్ అధ్యక్షుడు వై.వి. రమణ, బీసీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ,కే కృష్ణ, కె పుల్లయ్య, అధికార ప్రతినిధి తిరుమలేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, బుడగ జంగాల మండల అధ్యక్షుడు పరిగె సుంకన్న,, రాఘవేంద్ర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు.

### కమిషనర్ జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** తిరుపతి నగరంలో పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలోని రాజన్న పార్కు, పద్మావతి పార్కు, శ్రీనివాసం, విష్ణు నివాసం, బస్టాండ్, రైల్వే స్టేషన్, వినాయక సాగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణను కమిషనర్ పరిశీలించారు. పద్మావతి పార్కు ఉదయం తెరవకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్న కమిషనర్, శ్రీనివాసం, విష్ణు నివాసం పరిసరాల్లో పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వినాయక సాగర్ ప్రాంతం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం తరువాత వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.



## ప్రపంచదేశాల్లో ఇండియా అంటే మోదీ...మోదీ అంటే ఇండియా లా మారిపోయింది.







### మోదీ అంటే అభివృద్ధిలో 3 డి.
### సెపెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా అభియాన్ పేరుతో సేవా కార్యక్రమాలు.
### మోదీ పుట్టినరోజు దీపాలు వెలిగించిన బీజేపీ నాయకులు.
### ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోకు పాలాభిషేకం చేసిన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 17 ( నంది పత్రిక )** ప్రపంచదేశాల్లో ఇండియా అంటే మోదీ...మోదీ అంటే ఇండియా లా మారిపోయింది అని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో జరిగాయి.నంద్యాలలో ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాద దీపాలు బిజెపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు వెలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా మోదీ అధికారంలో కి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పై దృష్టిపెట్టి అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు.క్లిష్ట సమయంలో మోదీ అవలంబిస్తున్న విధానాలు ప్రపంచదేశాలు కొనియాడుతున్నాయన్నారు. ప్రధానిగా మూడుసార్లు అధికారంలో ఉంది దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరిచారన్నారు.దేశ ప్రజల ప్రయోజనాలకోసం కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మెప్పు పొందారన్నారు.ప్రాంచవ్యాప్తంగా ఇండియా అంటే మోదీ..మోదీ అంటే ఇండియా అనే విధంగా చేసిన నాయకుడన్నారు.సామాన్యునిగా జన్మించి నేడు పవర్ ఫుల్ మ్యాన్ ఆఫ్ ది ఇండియా గా పేరు తెచ్చుకున్నారన్నారు. మూడు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా,మూడు సార్లు భారతదేశ ప్రధాన మంత్రిగా పనిచేస్తున్న గొప్ప నాయకుడన్నారు.మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం ఓ సమావేశంలో ప్రధాని గురించి మాట్లాడుతూ మోదీ అంటే అభివృద్ధిలో 3 డి అని అభివర్ణించారు.ఇండియా అంటే ప్రపంచదేశాల్లో తలెత్తుకొని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో విజయం సాధించారన్నారు.నేషనల్ హైవే,రైల్వే ప్రాజెక్టులు,నీటి ప్రాజెక్టులకు వేల కోట్ల నిధులు మంజూరు చేసి ఇండియా అభివృద్ధిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు.మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా అభియాన్ పేరుతో నెలరోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు శ్రీకారం చుట్టారు.రక్తదాన శిబిరాలు,స్వచ్ఛతకార్యక్రమాలు,అనాథ ఆశ్రమాలు, దేవాలయాల్లో పూజలు,కుటుంబసభ్యులతో దీపాలు వెలిగించి,ఇరుగు,పొరుగు వారితో సైతం సామాజిక దీపాలు వెలిగించే కార్యక్రలు చేపడుతున్నారు.నెలరోజులు సేజ్ సేవాకార్యక్రమాలు నంద్యాల జిల్లాల్లో అభిరుచి మధు ఆదేశాల మేరకు వాడ,వాడ ల సేవాకార్యక్రమాల్లో బిజెపి అగ్రనాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తారన్నారు.పట్టణ,న బిజెపి శ్రేణులు ఒక పెద్ద పండుగలా అన్ని ప్రాంతాల్లో మమేకం అవుతార న్నారు.అనంతరం మాజీ ప్రధాని వాజపేయి విగ్రహం వద్ద ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రివర్యులు ఎం.ఎం.డి.ఫరూక్ ఆయన తనయుడు ఫిరోజ్ లు తో కలిసి దీపాలు వెలిగించి,ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోకు పాలాభిషేకం చేసి కేకు కట్ చేశారు.

## నంద్యాలలో గణేష్ నిమజ్జణం కోసం సకల ఏర్పాట్లు పూర్తి..

### కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో శాంతియుతంగా అంగరంగా వైభవంగా నిమజ్జనం చేస్తూ గణనాధుడిని సాగ నంపుదాం - ఫిరోజ్.“





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 17 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని చిన్న చెరువుకట్ట వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన కేంద్ర సమితి నాయకులు, వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసి ఐదు రోజులపాటు గణనాథుడికి నంద్యాలలో విశేష పూజలు చేయడం జరిగిందన్నారు.గణేష్ నిమజ్జనం కోసం రాష్ట్ర మంత్రివర్యులు నంద్యాల శాసనసభ్యులు ఫరూక్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చెరువుకట్టలో నీళ్ళను తరలించి నిమజ్జనం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నంద్యాలలో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా కూల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా అంగరంగా వైభవంగా నిమజ్జనం చేస్తూ గణనాధుడిని సాగ నంపుదామని నంద్యాల ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వినాయక ఘాట్ ను అభివృద్ధి చేసి తీరుతామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల గణేష్ కేంద్ర మహోత్సవ సమితి నాయకులు, వాలంటీర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి టీజీ భరత్ సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ కార్పొరేటర్ పల్లవి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని 18వ వార్డు మాజీ కార్పొరేటర్ పల్లవి, తన అనుచరులతో కలిసి మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పల్లవి మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, కర్నూలు నగర అభివృద్ధికి మంత్రి టీజీ భరత్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ప్రేమకాంత్, మురళి మోహన్, విజయ్ కుమార్, ప్రతాప్, బాబీ, మహాలక్ష్మి ఉన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గణేష్ సింగ్, బిజెపి నాయకులు రాఘవేంద్ర, అవేజ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి నగర్‌లో వెల్లివిరిసిన సేవాభావం

### ఘనంగా సామూహిక అల్పాహార వితరణ.. తరలివచ్చిన కాలనీవాసులు
### చిన్నటేకూరు రవి కుటుంబ సభ్యుల ఔదార్యంపై ప్రశంసల జల్లు



**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** కల్లూరు మండల కేంద్రంలోని శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో గురువారం ఆధ్యాత్మిక పరిమళం, సేవా నిరతి వెల్లివిరిశాయి. స్థానిక శ్రీ గోడల ఆంజనేయ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఏర్పాటు చేసిన సామూహిక అల్పాహార వితరణ మహోత్సవం అత్యంత ఘనంగా, వైభవంగా జరిగింది.

**సేవయే పరమావధిగా..:** ఈ సేవా కార్యక్రమానికి ప్రముఖ దాతలు చిన్నటేకూరు రవి, వారి ధర్మపత్ని మల్లేశ్వరి, కుమార్తెలు మంజు, శ్రీలేఖ, జోష్న, కుమారుడు అరవింద్, కుటుంబ సభ్యుడు మగ్ను ప్రత్యేకంగా విచ్చేసి అల్పాహార ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కాలనీవాసులందరికీ నోరూరించే వేడివేడి ఇడ్లీ, వడలను తమ చేతుల మీదుగా వడ్డించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. నిస్వార్థంగా సేవాకార్యక్రమాన్ని చేపట్టిన రవి దంపతులతో పాటు వారి కుమార్తెలు మంజు, శ్రీలేఖ, జోష్న, కుమారుడు అరవింద్, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండునూరేళ్లు వర్ధిల్లాలని కాలనీ పెద్దలు, ప్రజలు మనస్ఫూర్తిగా దీవించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు శేఖర్ రెడ్డి, అన్వర్ బాషా, షేక్షావలి, కాశమ్మ, వీరేష్, మౌలాలితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా గణపతి హోమం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని పాముల వీరన్న వీధిలో వెలసిన వినాయకుని విగ్రహం వద్ద శ్రీ అభయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు కనకవేటి జగన్మోహన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ గణపతి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక కళ్యాణం కోసం, వర్షాలు బాగా కురవాలని సంకల్పం చేసి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ‘ఆశీర్వాద దీపం’..!



**నంది పత్రిక ఆత్మకూరు..** సున్నిపెంటలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి . భారత్‌ను ప్రపంచంలోనే చీ.శీ.1గా నిలిపే శక్తియుక్తులను మోదీకి దేవుడు ప్రసాదించాలి. ‘సబ్ కా సాత్‌సబ్ కా వికాస్’ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు..దేశంలో మౌలిక సదుపాయాల కల్పన యజ్ఞంలా సాగుతోందంటూ మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు.

## ఆలయ అభివృద్ధికి గ్రానైట్ విరాళం ఇవ్వనున్న దాతలు



**మహానంది సెప్టెంబర్ 17 )నంది పత్రిక):-** ఒంగోలులోని మాజీ మంత్రి సిద్ధా రాఘవరావు నివాసంలో మహా నంది ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహానంది క్షేత్రంలో పాడైపోయిన సిమెంట్ ప్లాట్ ఫార్మ్ స్థానంలో, భక్తుల సౌకర్యార్థం పురాతన శైలి ఉట్టిపడేలా కట్ గ్రానైట్ బండలు వేసేందుకు అవసరమైన గ్రానైట్‌ను విరాళంగా ఇవ్వాలని కోరారు. ఇందుకు సిద్ధా రాఘవరావు, సిద్ధా సూర్యప్రకాశరావులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే గ్రానైట్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో మహానందీశ్వరుని తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీస్సులుఇచ్చారు.ఈకార్యక్రమంలోఏఈఓమధు,వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## పాణ్యం నియోజకవర్గంలో ఘనంగా ‘ఆశీర్వాద దీపం’

### ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 25 ఏళ్ల ప్రజాసేవా స్మరణ
### బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఉత్సాహంగా సేవా సంకల్ప అభియాన్



**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ‘25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్‘లో భాగంగా పాణ్యం నియోజకవర్గంలో “ఆశీర్వాద దీపం“ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆదేశాను సారం ఈ వేడుకను ఏర్పాటు చేశారు.కల్లూరు అర్బన్-2 మండల అధ్యక్షులు ఉలిందకొండ రవి అధ్యక్షతన, మండల ఇన్‌ఛార్జ్ హవిలాన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘమైన 25 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. దేశ ప్రగతి, పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఆయన అభివృద్ధి సంకల్పం మరింత ముందుకు సాగాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ దీపాలు వెలిగించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జ్ శ్రీరాములు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల మహేష్, సీనియర్ నాయకులు నటేష్, మండల కార్యదర్శి శివలింగం, రమేష్ నాయక్, కర్నూలు అర్బన్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ యాదవ్, నాయకులు రఫీ, సన్నీలతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో లోక కళ్యాణార్థం లక్ష్మీ గణపతి హోమం



**మహానంది సెప్టెంబర్ 17 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయ వినాయక మండపం వద్ద శ్రీ అంకాల పరమేశ్వరి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం లక్ష్మీ గణపతి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ఆర్.రామ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ జయాధులు, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా జరిపించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.పూజా కార్యక్రమంలో ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## “ఒక దీపం ఒక ఆశీర్వాదం ఒక సంకల్పం” కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులతో కలిసి ఆశీర్వాద దీపాన్ని వెలిగించిన కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం కలగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, వెనుకబడిన వర్గాలు సహా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలు, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సాధికారత, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజా సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సంకల్పించారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, సేవా భావంతో ముందుకు సాగుదాం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత్ మాత కీ జై, నరేంద్ర మోడీ గారి నాయకత్వం వర్ధిల్లాలి.

## బొల్లవరం చెరువు నీరు లేక వెలవెల



**మహానంది సెప్టెంబర్ 17 (నంది పత్రిక):-** తెలుగు గంగ ప్రధాన కాలువకు నీరు వదిలినా మహానంది మండలం బొల్లవరం చెరువు ఎండడంపై ప్రజలు తీవ్ర ఆవేదన పడుతున్నారు. తెలుగంగ ప్రధాన కాలువలో నీటి పారుదల ఉన్న,ఫీడర్ ఛానల్స్ నుంచి చెరువుకు చేరడం లేదని ఆరోపిస్తున్నారు. “బొల్లవరం చెరువుపై దృష్టి పెట్టండి మహాప్రభో“ అని ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి,యుద్ధప్రాతిపదికన చెరువు నింపాలని డిమాండ్ చేస్తున్నారు.



## నిజామాబాద్‌లో యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

నిజామాబాద్ నగరంలో పట్టపగలే యూట్యూబర్ భర్త హత్య జరిగింది. యూట్యూబర్ వైష్ణవి భర్త చిట్టూరి హరిబాబు (26)ను గుర్తుతెలియని వ్యక్తి కిరాతకంగా నరికి చంపాడు. నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద ఈ ఘోరం జరిగింది. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హరిబాబుపై ఓ వ్యక్తి కొబ్బరి బొండాలు నరికే కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ దాడిలో ముగ్గురు నిందితులు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. మిగతా వారు కారులో ఉండగా, ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి (19)కి, కోరుట్ల పట్టణంలోని ఏసుకోనిగుట్ట ప్రాంతానికి చెందిన హరిబాబుతో వివాహం జరిగింది.

# కౌశలం కార్యక్రమం ద్వారా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు







## అర్హత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గురువారం కౌశలం కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగమేళాలో ప్రైవేట్ సంస్థ ఎం ఎస్ ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూకు 200 మంది పైగా హాజరు కాగా 6 మంది ఉద్యోగులు గా ఎంపిక సాధించడం జరిగిందన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కౌశలం కార్యక్రమం ద్వారా వివిధ సంస్థలతో సమన్వయం చేసుకుని ప్లేస్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉద్యోగం లభించిన తరువాత పని ప్రదేశం దూరంగా ఉందనే కారణంతో అవకాశాన్ని వదులుకోవద్దని కలెక్టర్ సూచించారు. కెరీర్ ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనప్పటికీ వాటిని అధిగమిస్తూ పని పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని అన్నారు. అనుభవం, నైపుణ్యం పెరిగే కొద్దీ మంచి అవకాశాలు, మెరుగైన వేతనం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.యువత తమ వృత్తి జీవితంలో క్రమశిక్షణ, నైపుణ్యం, సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ సంస్థలో మంచి పేరు సంపాదించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఉద్యోగంలో చేరి తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవడంతో పాటు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్ అవకాశాలను యువత విస్తృతంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత శాఖలు, ప్రైవేట్ సంస్థలతో సమన్వయం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి ఎ.వెంకటలక్ష్మి, డిస్టిక్ కో ఆర్డినేటర్ ప్రశాంత్ రెడ్డి,ఎం.ఎస్.ఎన్. లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ హెచ్ ఆర్ టి.చక్రపాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.,

# ముఖ్యమంత్రి ప్రశంస జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సేవలకు జిల్లాకు గర్వకారణం





## జిల్లా అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అంకితభావంతో చేస్తున్న కృషికి అభినందనలు వెల్లువ...

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** మొగల్తూరులో సెప్టెంబరు 1న నిర్వహించిన "పేదల సేవలో ప్రజా వేదిక" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించడం జిల్లా ప్రజలకు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ప్రతినిధులకు గర్వకారణంగా ఉందని జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థలు, సంఘాల సభ్యులు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం ఇతర పురుష కలెక్టర్లకన్నా మిన్నగా మరింత అంకితభావంతో సేవలందిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ఎన్జీవో సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ప్రతినిధులు గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి నుంచి లభించిన ప్రశంసలు జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజా సంఘాలకు కూడా ఎంతో గర్వకారణంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కలెక్టర్ చదలవాడ నాగరాణి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆమె నాయకత్వంలో జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని వివిధ సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు తనను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రశంస తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మరింత అంకితభావంతో పనిచేస్తూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు అసోసియేషన్ కాలనీ సభ్యులు, మారుతీనగర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ సభ్యులు, దిరుసుమర్రు గ్రామ మాజీ సర్పంచ్ అల్లూరి చిరంజీవిరాజు, పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, మారుతి కమిటీ సభ్యులు, ప్రకృతి ఆశ్రమం డాక్టర్ వి.వి. శ్రీదేవి, వండర్ కిడ్స్ విద్యాసంస్థల అధినేత అల్లూరి రామకృష్ణ, లయన్స్ క్లబ్ లేడీస్ ప్రెసిడెంట్ వనజాక్షి, సెక్రటరీ వాణి తదితర వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ వృత్తిదారుల నైపుణ్యానికి మరింత ప్రోత్సాహం అందించాలి







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షిస్తూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలివిరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జ్యోతి ప్రజ్వలన చేసి, విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పకారులు, చేతివృత్తిదారులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విరాట్ విశ్వకర్మను సృష్టి, నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా భావిస్తారని, భారతీయ సంస్కృతిలో శిల్పకళ, చేతివృత్తులు, నిర్మాణ రంగానికి విశిష్ట స్థానం ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తమ నైపుణ్యంతో సమాజ అభివృద్ధికి, ఆర్థిక పురోగతికి విశ్వకర్మ వృత్తిదారులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షించడంతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిదారులు మరింత అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్లో జ్యోతిబా పూలే విగ్రహాన్ని కూడా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు, మహిళా విద్యను ప్రోత్సహించేందుకు,

వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని ఆమె పేర్కొన్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విరాట్ విశ్వకర్మ జయంతి ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత, నైపుణ్యం, కృషి పట్ల స్ఫూర్తిని నింపాలని, వృత్తిదారుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి గ్లోరియా, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ వి సూరిబాబు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణకుమారి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సిహెచ్ మోహన్ రావు, కే శ్రీనివాస్, రవీంద్ర భారతి, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 'ఆశీర్వాద్ కా దియా' వెలిగించిన మంత్రి టీజీ భరత్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) వెలిగించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత సేవ చేయాలని కోరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. దేశ ప్రగతికి ఆయన నాయకత్వం, దార్శనికత ఎంతో కీలకమని అన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, అమరావతి కార్యాలయానికి చెందిన డిప్యూటీ సీఈవో మరియు ఈవీఎం నోడల్ అధికారి ఎస్. ఆంజనేయులు తో కలిసి గురువారం వార్షిక తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ,అగ్నిమాపక భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. గోడౌన్ పరిసర ప్రాంతాలలో అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగించాలని, విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో డిఆర్ఓ పి. గ్లోరి ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ హెచ్. చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ తరపున మరపట్ల శ్యామ్, జనసేన పార్టీ తరపున బి. జయశివ, బహుజన సమాజ్ వాది పార్టీ తరపున ఇ.వి. శేఖర్, కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్. కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలి..

**స్నేహపూర్వక వాతావరణంలో అర్జీలు స్వీకరించి, సంతృప్తికర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో అర్జీదారులు పూర్తి సంతృప్తి చెందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుంచి మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సర్వేయర్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్జీదారులతో సంబంధిత అధికారులు స్వయంగా నేరుగా మాట్లాడి వారి సమస్యను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. అర్జీదారులతో కింది స్థాయి సిబ్బందితో మాట్లాడించకుండా సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్జీలు స్వీకరించే సమయంలో అధికారులు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని, అర్జీదారుల సమస్యను ఓపికగా విని వారికి తగిన విధంగా స్పందించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి గౌరవప్రదంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా అర్జీలపై ఎండార్స్‌మెంట్ ఇచ్చే సమయంలో పూర్తి వివరాలతో కూడిన స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. "ఈ సమస్య మా శాఖకు సంబంధించింది కాదు, మరో శాఖకు సంబంధించింది" అంటూ సాధారణ సమాధానాలు ఇవ్వకుండా, సమస్య ఏ శాఖ పరిధిలోకి వస్తుంది, దాని పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు, తదుపరి ఏం చేయాలి అనే అంశాలను స్పష్టంగా తెలియజేసేలా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ఆదేశించారు.ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు అర్జీదారుడికి సమస్య పరిష్కారంపై స్పష్టత కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, డిపిఓ వై దోసిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, మండలం ఎంపీడీవోలు తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా హి సేవ2026ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమాన్ని జిల్లాలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి ఆర్డీవోలు, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం తొలుత ప్రతి మండలంలో రెండు గ్రామాలు, మున్సిపాలిటీలో రెండు వార్డులను ఎంపిక చేసి దత్తత తీసుకుని, అక్కడ సమగ్ర కార్యాచరణను అమలు చేస్తామని చెప్పారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు నెలరోజుల పాటు నిర్వహించే స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, పట్టణ స్థానిక సంస్థలు, మండల స్థాయి అధికారులు, విద్యా సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, విద్యార్థులు, సఫాయిమిత్రలు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజల జీవన విధానంలో భాగంగా మార్చేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.స్వచ్ఛతా హి సేవ2026లో క్లీన్‌లినెస్ టార్గెట్ యూనిట్ల రూపాంతరం, పరిశుభ్రమైన ప్రజా ప్రదేశాలు, స్వచ్ఛ పాఠశాలయువత భాగస్వామ్యం, సఫాయిమిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిరాలు, ప్రజల భాగస్వామ్యం, 'స్వచ్ఛతా సే సమృద్ధి' అనే ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించాలి. సెప్టెంబరు 17న ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, సాయంత్రం దీపం వెలిగించి పరిశుభ్రమైన జీవన విధానానికి సంకల్పం చేసేలా కార్యక్రమాన్ని నిర్వహించాలి. సెప్టెంబరు 18న స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల్లో నాలుగు రకాల వ్యర్థాలను వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించాలని సూచించారు. గోడచిత్రాలు, థీమాటిక్ ఆర్ట్, వేస్ట్ టు ఆర్ట్ పోటీలు, వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సందర్శనలు, స్వచ్ఛతా సంభాషణలు, పాఠశాల డిబేట్లు నిర్వహించాలి. సెప్టెంబరు 19, 20 తేదీల్లో క్లీన్‌లినెస్ టార్గెట్ యూనిట్లు, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి నిర్ణీత సమయంలో శుభ్రపరిచి, ఆయా ప్రాంతాలను సుందరీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుభ్రపరిచిన ప్రాంతాల్లో మొక్కలు నాటి పట్టణ హరితాన్ని పెంపొందించాలని సూచించారు. సెప్టెంబరు 21, 22 తేదీల్లో రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్లు, టాక్సీ స్టాండ్లు, మార్కెట్లు, బజార్లు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు, కార్యాలయాలు, ప్రజా మరియు కమ్యూనిటీ మరుగుదొడ్లు, అధిక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలి.



మార్కెట్లు, బజార్లలో నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం, ప్లాస్టిక్ రహిత వాతావరణం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చూడడం, సొంత సంచుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.సెప్టెంబరు 23, 24 తేదీల్లో నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం, ఇంటి వద్ద కంపోస్టింగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండటం వంటి కార్యక్రమాలపై ఇంటింటి అవగాహన కల్పించాలి. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్లాత్, జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలలు, ఆర్‌డబ్ల్యూఏలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక క్రీడలతో కూడిన 'స్పోర్ట్స్ ఫర్ స్వచ్ఛత' కార్యక్రమాలను నిర్వహించాలి. చెత్తను వేరు చేసే కేంద్రాలను పునరుజ్జీవింపజేసి పాత బట్టలు, పుస్తకాలు, బొమ్మలు, ఇతర గృహోపకరణాల సేకరణ కార్యక్రమాలు చేపట్టాలి.సెప్టెంబరు 25, 26 తేదీల్లో క్లీన్ గ్రీన్ ఫెస్టివిటీస్‌లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. గణేష్ నిమజ్జనం అనంతరం ఘాట్లు, నీటి వనరుల పరిసరాల్లో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పూలు, పూజా సామగ్రి వ్యర్థాలను కంపోస్టింగ్‌కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యాటక ప్రదేశాలు, అధిక రద్దీ ప్రాంతాలు, బీచ్‌లు, యాత్రా ప్రదేశాలు, ప్రజా మరుగుదొడ్ల వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించాలి. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతపై పౌర బాధ్యతను పెంపొందించేలా అవగాహన కల్పించాలి.సెప్టెంబరు 28, 29 తేదీల్లో 'కబాడ్ సే జుగాడ్', 'కబాడ్ సే కళా' కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. వ్యర్థ పదార్థాలతో ఉపయోగకరమైన వస్తువులు, కళాకృతులు తయారు చేయడం, ప్లాస్టిక్ రీసైక్లింగ్ మేళాలు, పునర్వినియోగం, రీసైక్లింగ్ కార్యక్రమాలను చేపట్టాలి.సెప్టెంబరు 30న సఫాయిమిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిరాలను నిర్వహించాలి. సఫాయిమిత్రలు, పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి వివిధ సంక్షేమ, సామాజిక భద్రతా పథకాలతో అనుసంధానం కల్పించాలి. రక్షణ పరికరాలు, పి పి ఈ కిట్లు అందించడంతో పాటు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించాలి.అక్టోబరు 1న ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు 'ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్' కార్యక్రమం కింద సామూహిక శ్రమదానం, విస్తృత స్థాయి శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛతా అంబాసిడర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబరు 2న స్వచ్ఛ భారత్ దివస్‌ను నిర్వహించాలి. ప్రజా ప్రదేశాలు, వృద్ధాశ్రమాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలి. శుభ్రపరిచిన ప్రాంతాల్లో మొక్కలు నాటి పట్టణ హరితాన్ని పెంపొందించాలి. స్వచ్ఛతా ప్రతిజ్ఞ, వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2026, నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన కల్పించాలి. అక్టోబరు 3 నుంచి 5 వరకు చెరువులు, నదులు, ఘాట్లు, బీచ్‌లు, డ్రెయిన్లు, ఇతర నీటి వనరుల వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించాలి. అక్టోబరు 6న ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, భవనాలు, కార్యాలయ ప్రాంగణాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలి. అక్టోబర్ 7న గౌరవ భారత ప్రధానమంత్రి 25 వసంతాల ప్రజా సేవా ప్రస్థానం సందర్భంగా ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమాల నిర్వహణ. అక్టోబరు 8న రైల్వే కార్యాలయాలు, స్టేషన్లు, ట్రాక్‌లు, ఇతర రైల్వే మౌలిక సదుపాయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి.అక్టోబరు 9, 10 తేదీల్లో ఇంటింటి అవగాహన కార్యక్రమాల ద్వారా నాలుగు రకాల వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేయడం, ఇంటి వద్ద కంపోస్టింగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిరాకరించడం, పెద్ద ఎత్తున వ్యర్థాల వేరు చేసే కార్యక్రమాలను నిర్వహించాలి.అక్టోబరు 11 నుంచి 17 వరకు నవరాత్రి సందర్భంగా స్వచ్ఛ పర్వ్, హరిత్ పర్వ్ నిర్వహించాలి. జీరో వేస్ట్ కార్యక్రమాలు, ఎకో పండాల్స్ ఏర్పాటు, పూలు మరియు పూజా సామగ్రి వ్యర్థాల కంపోస్టింగ్, యువతను స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలి. అక్టోబరు 17న స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమం ముగింపు కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె అన్నారు.జిల్లాలో నిర్వహించే స్వచ్ఛతా కార్యక్రమాలను సంబంధిత పోర్టల్‌లో ఈవెంట్లుగా నమోదు చేసి, కార్యక్రమాల పురోగతిని ప్రతిరోజూ నివేదించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, కార్యక్రమం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి పట్టణం, గ్రామం, ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ, ప్రజా ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా సమష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, డిపిఓ వై దోసిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, మండలం ఎంపీడీవోలు తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పీపీపీ విధానంలో నూతన ప్రైవేట్ యం.ఎస్.యం.ఇ పార్క్ లు, పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి.



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 17 నంది పత్రిక** పీపీపీ విధానంలో ప్రైవేట్ ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు ప్రోత్సాహం అందించి నూతన పరిశ్రమల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గురువారం జిల్లా పరిశ్రమల ఎగుమ తుల ప్రోత్సాహక మండలి సమావేశం మరియు పెట్టుబడి దారులతో ముఖాముఖి సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య (పి.పి.పి) విధానంలో ప్రైవేట్ భూములను పారి శ్రామిక అవసరాలకు విని యోగించు కునేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని అన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు అవసర మైన మౌలిక సదుపాయాలు, బ్యాంకు రుణాల మంజూరులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. పారిశ్రా మికాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యత, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్న విధానంతో జిల్లాలో ప్రైవేట్ ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల ఏర్పాటుపై ఆసక్తి పెరుగు తోందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవస రమైన మౌలిక వసతులు కల్పించ డం ద్వారా స్థానికం గా కొత్త పరిశ్రమలు ఏర్పడి, యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. జిల్లాలో పారిశ్రామిక భూమి కొరత, అధిక భూమి ధరలు వంటి సమస్యలకు ప్రత్యామ్నాయంగా పిపిపి విధానంలో ప్రైవేట్ భూములను అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్కులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టా లన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపా యాలను కల్పించే అవకాశాలను కల్పించడం జరుగు తుందన్నారు. తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు ప్రాంతాల్లో ప్రైవేట్ భూముల ఆధారం గా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ముందుకు వస్తున్నా యన్నారు. ఈ పార్కుల ద్వారా ఆహార ప్రాసెసింగ్, ఆక్వా ఆధారిత పరిశ్రమలు, కొబ్బరి ఆధారిత ఉత్పత్తు లు, ఇంజినీరింగ్, ప్యాకేజింగ్ తదితర రంగాల్లో కొత్త యూనిట్ల స్థాపనకు అవకాశాలు ఏర్పడ తాయన్నారు. జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక వనరులకు విలువ జోడించడం, ఉపాధి కల్పించడం, చిన్న పారిశ్రామికవేత్తలకు అనుకూల వాతావ రణం కల్పించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు కు ఔత్సాహిక పారి శ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పారిశ్రా మిక అభివృద్ధి వేగవంతం కావా లంటే సంబంధిత శాఖ లన్నీ సమన్వ యంతో పనిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతు న్నారని, వారికి అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, బ్యాంకు రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంఎస్ఎంఈ యూనిట్లతో పాటు పలువురు కలిసి క్లస్టర్ రూపంలో ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచన లతో ముందుకు వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆర్థిక సహకా రంతో వేగంగా అభివృద్ధి సాధించ వచ్చని వివరించా రు. ఎం ఎస్ ఎన్ ఈ పార్కులలోని ఖాళీ స్థలాలను ఆసక్తి ఉన్న వ్యాపారవే త్తలకు కేటాయించా లన్నారు. చెంచువాడ గ్రామంలో మూడు ఎకరాల దేవాదాయ శాఖ భూమి ని లీజుకు తీసుకొని ఎంయూజ్మెంట్ పార్కు స్థాపనకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తను జిల్లా కలెక్టర్ అభినందించారు.అనంతరం పరిశ్రమల శాఖ ప్రగతిని సమీక్షిస్తూ, జూలై 29 తేదీ నుండి సెప్టెంబర్ 16వ తేదీ నాటికి వరకు సింగిల్ విండో పోర్టల్ ద్వారా వివిధ శాఖల అనుమతుల కోసం మొత్తం 61 దరఖాస్తులు రాగా 49 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని మిగిలిన 12 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయన్నారు. ఎం ఎస్ ఎమ్ ఈ లకు వివిధ రాయితీలు, పాలసీల కింద 9 యూనిట్లకు గాను 62లక్షల 5వేల682 రూపాయలు మంజూరు చేయటం జరిగిందని, దీనిలో ఎస్ సి కు చెందిన 2 యూనిట్లకు గాను 53లక్షల39వేల500 రూపాయలు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. పారిశ్రామికవేత్తల అభ్యర్థనలను సమయానికి పరిష్కరించడం ద్వారా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించవచ్చని, దీనికి అన్ని శాఖల సమన్వయం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, వివిధ పరిశ్రమల నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవస్థానం నందు గురువారం నాడు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ విశ్వకర్మ భగవాన్



చిత్రపటానికి పూలమాలలు వేసి పూజాది కార్యక్రమంలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసచార్యులు, ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ ఆచార్యులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యాభివృద్ధి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్, 17 సెప్టెంబర్ నంది పత్రిక** నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యాభివృద్ధి చెంది, బాల్యం లో విద్యలో మెరుగైన ప్రగతి సాధించి, భవిష్యత్తులో సమాజానికి మంచి పౌరులను అందించ గలుగుతామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం వశిష్ట సమావేశ మందిరం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాతీయ నులిపు రుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వ హించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో సెప్టెంబర్ 25వ తేదీన న జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం (నేషనల్ డి-వార్మింగ్ డే) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలు, ఇంటర్మీ డియట్ కళాశాల లు, ఐటీఐలు, డిగ్రీ మొదటి సంవత్సరం కళాశాలల్లో చదువు తున్న 3లక్షల49వేల301 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా పిల్లల వయస్సును బట్టి అల్బెండజోల్ మాత్రలను అందించనున్నారు.12 సంవత్సరాల పిల్లలకు: అల్బెండజోల్ 200 మిల్లీగ్రాముల అర్ధమాత్ర (టాబ్లెట్) ఇవ్వనున్నారు.35 సంవత్సరాల పిల్లలకు: అల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల ఒక మాత్రను రెండు చెంచాల మధ్య నలిపి పొడిగా చేసి, నీటిలో కలిపి ఇవ్వనున్నారు.519 సంవత్సరాల పిల్లలకు: అల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రను నమిలి చప్పరిస్తూ మింగే విధంగా ఇవ్వను న్నారు.మాత్రల పంపిణీ సమయంలో పిల్లల వయస్సుకు అనుగు ణంగా సరైన మోతా దును అందించేలా వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యా యులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆరోగ్యవంతమైన బాల్యం ద్వారా పిల్లలు విద్యలో మెరుగైన ప్రగతి సాధించి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిల్లలకు మాత్రలు అందించే సమయంలో ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని, వయస్సుకు అనుగుణంగా మాత్రలను అందించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నులిపు రుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సిహెచ్.వి.భారతి లక్ష్మి మాట్లాడుతూ పిల్లలలో కడుపు లోని నులిపురు గులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, గుండ్రని పురుగులు వంటి పరాన్నజీవుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించడం జాతీయ నులిపు రుగుల నిర్మూలనా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో కడుపు నొప్పి, ఆకలి తగ్గడం, రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించా రు. పిల్లలకు క్రమం తప్పకుండా నులి పురుగుల నిర్మూల న మాత్రలు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, శారీరక మరియు మానసిక ఎదుగుదలకు తోడ్పడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్. బి ఎస్ కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.ఎం.ఆర్. కిశోర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు, డి ఇ ఐ సి మేనేజర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అందరి ఆరోగ్యం కోసమే వైద్యశిబిరం

## డాక్టర్ నరసింహులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17, నంది పత్రిక** అందరికి ఆరోగ్యం అనే ముఖ్య ఉద్దేశం తో ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఆరోగ్యపై అవగాహన కలిగిస్తూ, వారి వ్యాధులకు తగిన వైద్యం అందించి, మందులు ఇవ్వడం జరుగుతుందని ఆళ్లగడ్డ అర్బన్ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా గురువారం స్థానిక శారదా శిల్పకలా మందిరంలో ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజల ఆరోగ్యంపై అన్ని సౌకర్యాలను ప్రజలకు వివరించారు. ఆరోగ్యంపై అవగాహన ద్వారా ప్రజలను అందరినీ వ్యాధులనుండి రక్షించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. కావున ప్రజలందరూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరుగు వైద్య శిబిరాల నందు పాల్గొని మీ వ్యాదులకు చికిత్స పొంది ఆరోగ్యంగా జీవించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఐ ఓ అధికారి లక్ష్మీప్రసన్న, ఎం పి హెచ్ ఓ దస్తగిరి రెడ్డి, సచివాల ఏఎన్ఎం, టీవీ సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి, ఆశ వర్కర్లు, శిల్పకళా మందిరం రవీంద్ర ఆచారి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డసెప్టెంబర్ 17 నంది పత్రిక–** అధికారం చేతిలో ఉండి సొంత తండ్రి సాగునీటి సలహాదారుడిగా ఉన్నప్పుడు రైతుల సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ నాయకులు నేడు రైతులను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని చూడడం సిగ్గుచేటని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఉయ్యాలవాడ మండలంలో ఆర్ పాంపల్లె ఉయ్యాలవాడ గ్రామాలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పర్యటించారు. తాగునీటి సమస్య నివారణ చర్యలపై గ్రామస్తులు రైతులతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది జూన్ వరకు ఎక్కడా తాగునీటికీ ఇబ్బంది రాకూడదనే ఉద్దేశంతో ఉయ్యాలవాడ మండల పరిధిలోని 60 చెరువులను నింపే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే 10 నుంచి 11 చెరువుల నింపడం జరిగిందని ప్రస్తుత నీటి ఎద్దడి దృష్ట్యా మనుషులు మూగజీవాల దాహార్తిని తీర్చడం బోర్లు రీఛార్జ్ అవ్వడమే మా మొదటి ప్రాధాన్యం. ఎవరు అన్యథా భావించకుండా చెరువుల నీటిని పంటలకు మళ్లించకుండా పొదుపుగా వాడుకోవాలని రైతులను కోరారు దేవుడి దయ వల్ల వర్షాలు పడి నీటి లభ్యత పెరిగితే తప్పకుండా ఆరుతడి పంటలకు నిలిచే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కాలువల వెంబడి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఇరిగేషన్ పోలీస్ విభాగాల సమన్వయంతో అర్ధరాత్రి అయినా సరే పర్యవేక్షించేలా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేస్తామన్నారు. డీఎస్సీ ఐ సంవత్సరము గడిచిన తర్వాత వైసిపి వాళ్లు తమ రాజకీయం కోసం స్పోర్ట్స్ కోటాలో అవినీతి చేశారని విమర్శించడం సిగ్గుచేటు ఉన్నారు 16,000 మంది కాదని 16 వేల కుటుంబాలు టార్గెట్ చేసి వాళ్ళు మాట్లాడుతున్నారనేది ప్రతి ఒక్కరు గమనించాలి. అక్టోబర్లో డిఎస్సి నిర్వహిస్తారని అనంతరం మళ్లీ మూడు డీఎస్సీ నిర్వహించడం వల్ల వేల కుటుంబాల జీవితాలు బాగుపడతాయన్నారు. ఆమె వెంట గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com